ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 11 :: సంచిక 313 | విజయవాడ, మే 17, 1971 సోమవారం | 6 పేజీలు :: 15 పైసలు

సిరిటోన్
ఉత్తమము, రుచికరము అయిన పోషకాహారము
సిరీస్ వారి ఉత్పత్తి

GUNTA CIGARS
ఘంటచుట్టలు
శ్రేష్ఠమైనవి.
ఎందుకంటె ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే అమృతాన్ని విస్తారంగా మింగుటకు పోటీయక మీ దేహానికి కొడ్డుతుము.
Depot
N.H.R. Nagar
4 Lane, GUNTUR
రేవతి టుబాకో కంపెనీ,
నాంపల్లి, హైదరాబాద్ A. P.)

పాతకాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షులుగా శ్రీ సాదిక్ ఆలీ ఎన్నిక

శ్రీ నిజలింగప్ప ప్రతిపాదనకు ఎ. ఐ. సి. సి. ఆమోదం

'యువకులతో పాత కాంగ్రెస్‌కు నవజీవనం'

తన కర్తవ్యంపై శ్రీ సాదిక్ ఆలీ ప్రకటన

ముస్సీనగర్, మే 16 — పాత కాంగ్రెస్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ సాదిక్ ఆలీ నేడుకూడ పత్రికల వారితో మాటాడారు. సంస్థలో యువకులను ఎక్కువ సంఖ్యలో చేర్చుకోవడం ద్వారా సంస్థకు నూతన నవజీవనాన్ను కల్పించడమే తన ప్రథమ కర్తవ్యమని అన్నారు.

సంస్థలో చీలిక వలన, మధ్యంతరం ఎన్నికల ఫలితంగాను కొన్ని పరిణామాలు వాటిల్లి నాయని అయన అన్నారు.

యువకులను చేర్చుకొని పటిష్ఠంచేసుకోవడం ద్వారా సంస్థకు పునర్జీవం యివ్వాలన్న తలంపు తనకు గలదని శ్రీ సాదిక్ ఆలీ చెప్పారు.

ఇటీవల ఎన్నికలలో తాను అనేక మంది శక్తియుక్తిగల యువకులను చూశానని, వారి శక్తి యుక్తులను వినియోగించుకోవాలని అయన అన్నారు.

తాను ఢిల్లీకి వెడుతున్నతరువాత పార్టీ భావన వర్కింగ్ కమిటీని ప్రకటించుతానని శ్రీ ఆలీ చెప్పారు.

కమిటీలో ఎన్నికైన సభ్యులంతా కొనసాగగలరని ఆయన అన్నారు.

తాను కాంగ్రెస్ అధ్యక్ష పదవికి "రాష్ట్ర అధ్యక్షుడు" అన్న వాడను శ్రీ ఆలీ అంటించారు. తాను తాత్కాలిక అధ్యక్షుణ్ణి మాత్రమే నని అయన పత్రికల వారికి వివరించారు.

కొత్త వర్కింగ్ కమిటీ సభ్యుడుగా వుండడానికి శ్రీ సంజీవరెడ్డి వైముఖ్యం

ముస్సీనగర్, మే 16 —

ప్రతిపక్ష కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ సాదిక్ ఆలీని శ్రీ నిజలింగప్ప నేడు నామినేట్ చేశారు. ఈ ప్రతిపాదనను ఎ.ఐ.సి.సి. ఆమోదించింది.

శ్రీ సాదిక్ ఆలీని "రాజీ అధ్యక్షుడిగా" శ్రీ నిజలింగప్ప నిర్ణయించారు. అందరికి ఆమోదయోగ్యమైన పార్టీ అధ్యక్షుని ఎన్నుకొనడంలో ఆగ్రనాయకులమధ్య ఏకాభిప్రాయం కుదరనందున శ్రీ నిజలింగప్ప నేటి ఉదయం శ్రీ సాదిక్ ఆలీని తన వారసుడుగా నిర్ణయించారు.

శ్రీ సాదిక్ ఆలీ ఎన్నిక కూడా తాత్కాలికమైనదే, ఈ విషయం శ్రీ సాదిక్ ఆలీ కాంగ్రెసు అధ్యక్షపీఠాన్ని స్వీకరిస్తూ స్పష్టపరిచారు.

పార్టీ వియోగానికి అనుగుణంగా కొత్త అధ్యక్షుని వచ్చే మూడు, నాలుగు నెలలలో ఎన్నుకొనవలసివుందని శ్రీ సాదిక్ ఆలీ అన్నారు.

పార్టీ అధ్యక్షుని నామినేట్ చేసే అధికారాన్ని కాంగ్రెసు అధిష్ఠానవర్గం శ్రీ నిజలింగప్పకు ఇవ్వటం తెలుస్తున్నది.

పార్టీ అధ్యక్షి పదవికి అందరికి ఆమోదయోగ్యమైన అభ్యర్థిని నిర్ణయించే అధికారాన్ని వర్కింగ్ కమిటీ ఇంతకు పూర్వం యివ్వనప్పటికి, దానివలన ప్రయోజనం చేకూరలేదు. పార్టి నాయకుల మధ్య అంగీకారం కుదరలేదు.

అందుచేత పార్టి అధ్యక్ష పదవికి అగ్రనాయకులలో కొందరు పేరుపేరు అభ్యర్థుల తరఫున శ్రీనవప్రచారం చేయడం దృష్ట్యా ఎర్పడిన పరిస్థితిలో ఎన్నికలు జరిపి వేరే పార్టికి హాని జరుగగలదని భావించి, తన వారసుని నిర్ణయించే అధికారాన్ని శ్రీ నిజలింగప్పకు యిచ్చారు.

పార్టి నాయకులలో ఒకవర్గం డాక్టర్ వి. సి. సుందరన్‌ను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకోవాలని ప్రతిపాదించగా, ప్రతినిధులలో హెచ్చుభాగం డాక్టర్ రాందుసింగ్ సింగ్‌ను సమర్థిస్తున్నారని, ఈ పరిస్థితిలో ఎన్నికజరపడం సముచితం కాదని కూడా పార్టి అధిష్ఠానవర్గం నిర్ణయించింది.

శ్రీ సాదిక్ ఆలీని నామినేట్ చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించారు.

పార్టి అధ్యక్షునిగా తాను శ్రీ సాదిక్ ఆలీని నియమిస్తున్నట్టు శ్రీ నిజలింగప్ప ప్రకటించారు.

ఈ ప్రతిపాదనను శ్రీ సి. వి. గుప్త, శ్రీ ఎస్. సంజీవరెడ్డి సమర్థించారు. హస్తధ్వనులతో ప్రతినిధులు ఈ ప్రతిపాదనను ఆమోదించారు.

శ్రీ నిజలింగప్ప అధ్యక్ష స్థానంనుంచి లేచి, శ్రీ సాదిక్ ఆలీని ఆహ్వానించి ఆ స్థానం స్వీకరించవలసిందిగా కోరారు.

కాంగ్రెసు అధ్యక్ష పీఠంనుంచి శ్రీ సాదిక్ ఆలీ ప్రసంగిస్తూ తాను తాత్కాలిక అధ్యక్షునిగా వ్యవహరించగలనని అన్నారు.

తాను నిర్వహించ వలసిన కర్తవ్యం కష్టమైనదని, పార్టి కార్యకర్తలు తనకో సహకరించాలని శ్రీ సాదిక్ ఆలీ అన్నారు.

శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు అధ్యక్షులుగా కొనసాగాలని హెచ్చుమంది కోరుతున్నారని అయితే ఇంత పెద్ద బాధ్యతను ఆయన నెత్తిన పెట్టడం "దుర్మార్గం"గా వుండగలదని అయన అన్నారు.

శ్రీ నిజలింగప్ప కృషికి శ్రీ సాదిక్ ఆలీ నివాళులర్పిస్తూ క్లిష్టమైన దశలో శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు అధ్యక్ష పదవి బాధ్యతను నిర్వహించారని అన్నారు.

వచ్చే మూడు, నాలుగు నెలలో కొత్త ప్రెసిడెంట్‌ను ఎన్నుకొనడం జరగగలదని శ్రీ సాదిక్ ఆలీ అన్నారు.

తాను కాంగ్రెస్ కార్యదర్శిగా పదేళ్ళుగా పనిచేస్తున్నానని, అందుచేత తాను కాంగ్రెస్ అధ్యక్షపదవిని స్వీకరించాలనే సంకల్పం లేదని. బయటికి వెళ్ళి "స్వచ్ఛమైనగాలి పీల్చాలని తాను భావిస్తానని" అన్నారు.

"అయితే కర్తవ్య నిర్వహణకు వచ్చే ఆటంకాలను ఓరిమి వహించవలసి వుంటుంది" అని ఆయన అన్నారు.

కొత్త కాంగ్రెసుతో ఐక్యత ప్రతిపాదనను శ్రీ సాదిక్ ఆలీ త్రోసిపుచ్చుతూ, పాత కాంగ్రెసు కీలకమైన వాగ్రాను నిర్వహించవలసి వుందని, వార్తాని పటిష్ఠంచేయవలసిన అవసరం వుందని అన్నారు.

మధ్యంతర ఎన్నికలను గురించి శ్రీ సాదిక్ ఆలీ ప్రస్తావించి, ఫలితాలను చూసి పార్టి నిరుత్సాహపడిందని. అయితే, ఎన్నికలు స్వేచ్ఛగా జరగలేదని తాను అభిప్రాయపడుతున్నానని అన్నారు.

పార్టి కార్యకర్తలు కిందనుంచి పార్టిని పటిష్ఠం చేయాలని, క్రమశిక్షణారాహిత్యం వలనే పార్టి చీలిపోయిందనే విషయాన్ని గుర్తించాలని అన్నారు.

వచ్చే అయిదు ఏటి [illegible] పదవులు ఏమి ఆశించడం లేదనీ ప్రకటించి, కష్టించి పని చేయాలని అని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి సూచన

కొత్త వర్కింగ్ కమిటీలో యువకులకు, కొత్తవారికి ప్రాధాన్యం యివుమించాలని శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ సాదిక్ ఆలీకి విజ్ఞప్తి చేశారు.

యువకులు ఉన్న వర్కింగ్ కమిటీని ఏర్పాటుచేయడం ద్వారా విప్లవాత్మకమైన కార్యక్రమంతో ప్రజల వద్దకు వెళ్ళడం సాధ్యపడగలదని అన్నారు.

తనను కొత్తగా ఏర్పాటుచేసే వర్కింగ్ కమిటీలో సభ్యునిగా నియమించరాదని, కనీసం ప్రత్యేక ఆహ్వానితునిగానూ వుంచరాదని శ్రీ సంజీవరెడ్డి శ్రీ సాదిక్ ఆలీకి విజ్ఞప్తి చేశారు.

(మిగతా 2 వ పేజీలో)

"ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలను విశ్వసిస్తున్న పార్టీల సమైక్యాన్ని సాధించాలి"

పాత కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. లో శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

చీఫ్ ఎలెక్షన్ కమిషన్‌ను, ప్రధానిని నిందించడం నిష్ప్రయోజనమని వ్యాఖ్య

ముస్సీనగర్, మే 16 —

ప్రజాస్వామ్యంలో, సోషలిజంలో విశ్వాసం గల అన్ని పక్షాలను సమైక్యం కావించడానికి పాత కాంగ్రెసు పార్టీ చొరవ తీసుకొనాలని నేడు ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆర్థిక, రాజకీయ తీర్మానంపై చర్చ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

లోకసభ మధ్యంతరం ఎన్నికలలో పార్టీకి కలిగిన అపజయానికి చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌నో, ప్రధానినో నిందించడం మానుకొనాలని ఆయన నాయకులను కోరారు.

నాలు పార్టీలలో కూడిన సమాఖ్యకు మెజారిటీ వచ్చినప్పటికి, కేంద్రంలో ఏర్పాటైన ఎస్. వి. డి. ప్రభుత్వం మూడు మాసాలకన్న ఎక్కువకాలం వుండేదికాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కనీసం ఇప్పుడైనా ఢిల్లీలో ఏకపక్ష ప్రభుత్వం ఏర్పడడం దేశానికి శ్రేయోదాయకమని అయన పేర్కొన్నారు.

[illegible] పార్టీలలో మరో చీలికకు కారణమైన శ్రీ [illegible] పాటిల్ ప్రసంగించిన వ్యవస్థతరం ఎన్నికలలో చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ అనుసరించిన విధానాలను తీవ్రంగా విమర్శించారు.

వ్యక్తి ఆరాధన తత్వాన్ని పెంపొందించడానికి ప్రధాని చేసిన ప్రయత్నాలను కూడా అయన దుయ్యబట్టారు.

ప్రసంగం వివరాలు

ముస్సీనగర్, మే 16 — పాత కాంగ్రెసు అఖిల భారత కమిటీ సమావేశంలో నేడు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, కొత్త కాంగ్రెసుతో గౌరవప్రదమైన సమైక్యం అసాధ్యమైన పక్షంలో ప్రజలను చిన్న చిన్న వర్గాలుగా చీలిపోయిన సోషలిస్టులను సమీకరించడం ఒక్కటే ప్రత్యామ్నాయం కాగలదని సూచించారు.

పార్టి ఆర్థిక, రాజకీయ తీర్మానాన్ని పరిష్కరిస్తూ, ప్రజాస్వామ్య సోషలిజంలో విశ్వాసం గల అన్ని పార్టీల సమైక్యం కావించడానికి పార్టి బాధ్యతకొన్నపక్షంలో ప్రత్యామ్నాయమైన ప్రజాస్వామ్యవాదాన్ని నిర్మించడం సాధ్యంకాగలదని శ్రీ రెడ్డి వివరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దేశానికి మేలు చేకూర్చకపోతే లేదా ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోతే దౌర్జన్య వహించడానికి అటు పార్టి అత్యవసరమని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

ఇట్టి లక్ష్యాన్ని సాధించలేకపోతే, దేశం పూర్తిగా మితవాదంవైపు లేదా అతివాదంవైపు మారగలదని, ఈ రెండు రాజకీయ ధోరణులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనవని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

లోకసభ మధ్యంతర ఎన్నికలలో పార్టి పరాజయాన్ని పొందిన తర్వాత కూడా నాయకులు దానినుంచి గుణపాఠాన్ని నేర్చుకొనకపోవడం విచారకరమని శ్రీ రెడ్డి అన్నారు.

పెద్ద పెద్ద గంభీరోపన్యాసాలు చేసి, తియ్యని తీర్మానాలను ఆమోదించే ధోరణిని వారు ఇప్పటికి అవలంబిస్తున్నారని శ్రీ రెడ్డి విమర్శించారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా అన్నారు:-

"చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ అక్రమాలనుచేపట్టనట్టు ఆరోపించడంద్వారానో, శ్రీమతి ఇందిరా గాంధి చేసిన పొరపాటు వికటింపు పెట్టడం ద్వారానో నాయకులు తమ బాధ్యతను మరువరాదు. చీఫ్ ఎలెక్షన్ కమిషనరేమి. ప్రధానిని నిందించడాన్ని మానుకోవాలి. మనము చేసిన పొరపాట్లను గురించి తెలుసుకొందాము. వాటికి మనమే బాధ్యులమని ఒప్పుకొందాము. వాటిని తక్కువచేసుకొనడానికి ప్రయత్నించాము, వాస్తవాలను ఎదుర్కొందాము.

"మన పార్టి గాంధినగర్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు కొత్త కాంగ్రెసు తీర్మానాలకంటె ఎక్కువ విప్లవాత్మకమైనవిగా వున్నప్పటికి, మనము సమాజంలో పేద వర్గాలను ఆకర్షించలేకపోయామని మనం ఒప్పుకుందాము. శ్రీమతి ఇందిరా గాంధి పేద మెజారిటిని సంపాదించిన విషయాన్ని మనం అంగీకరిద్దాము. ఓటర్లు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్టుగా మనం ఒప్పుకొందాము.

"విజయాన్ని పొందినదానికి కేవలం కార్యక్రమం ఒక్కటే చాలదు. సడలనిది కూడా వుండాలి. ఉదాహరణకు మన పార్టి ప్రభుత్వం [illegible] బిల్లుపై ప్రతికూల వైఖరి అవలంబించి దాన్ని పేర్కొనవచ్చు. మనకో కొనసాగు ప్రతిపత్తిని [illegible] అవలంబించినదని కాంగ్రెస్ పార్టి కారణం పొందుపరిచి [illegible] సవరణలతో బిల్లు రద్దుచేయాలని మనం పట్టుపట్టాము. కాని, పార్లమెంటులో బిల్లును అతిరేకంగా ఓటుచేశాము.

పశ్చిమ బెంగాల్ ప్రతినిధి సవరణ

పశ్చిమ బెంగాల్ ప్రతినిధి [illegible] నేడో తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించారు. మధ్యంతర ఎన్నికలలో [illegible] సంబంధించిన తరువాత ప్రధాని పత్రికల వారితో మాట్లాడుతూ ఇతర దేశాలు గైకొనే వైఖరిపై బంగ్లాదేశ్ విషయంలో ఇండియా మమ్మల్ని ఇరకాటంలో పెట్టి, ఇక్కడ కొన్ని శరణార్థుల శిబిరాలను ఏర్పాటుచేసి వుండవని అన్నారు.

బంగ్లాదేశ్ ప్రతిపత్తిని ఇండియా

(మిగతా 3 వ పేజీలో)

తూర్పు బెంగాల్ సమస్యపై ఇండియా నిర్ణయం

ఇతర దేశాలపై ఆధారపడుండరాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 16 —

తూర్పు బెంగాల్ విషయంలో ఇండియా ఎటి నిర్ణయం గైకొన్నప్పటికి అది స్వేచ్ఛగా గైకొన్న నిర్ణయంగా వుండగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు పేర్కొన్నారు.

సంబంధించిన తరువాత ప్రధాని పత్రికల వారితో మాట్లాడుతూ ఇతర దేశాలు గైకొనే వైఖరిపై బంగ్లాదేశ్ విషయంలో ఇండియా



కుటుంబ సమేతంగా చూడండి!
సుపుత్రుడు
LAKSHMI



తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారం

శ్రీ చొక్కారావు సూచించిన కొత్త సూత్రం కేంద్ర నాయకులచే పరిశీలన

న్యూఢిల్లీ, మే 16 —

తెలంగాణా సమస్యకు తుది రాజకీయ పరిష్కారం కనుగొనడానికి కొత్త సూత్రం ఒకటి ఇప్పుడు కేంద్ర నాయకుల పరిశీలనలో వున్నట్టు నిన్న ఇక్కడ నమ్మకమైన వర్గాలద్వారా తెలియవచ్చింది.

తెలంగాణా ప్రాంతీయ కమిటి అధ్యక్షుడు శ్రీ టి. చొక్కారావు గత వారంలో ఈ సూత్రాన్ని ఇక్కడకు తీసుకొచ్చారు. ఆ సూత్రంపట్ల తెలంగాణా ప్రజాసమితి నాయకులు సముఖత తెలియజేసిన తరువాతనే ఆయన ఈ సూత్రాన్ని ఇక్కడకు తీసుకొచ్చారు.

ఆ సూత్రపు వాస్తవ స్వభావాన్ని తెలియనీయకుండా ఇంకా రహస్యంగా వుంచినప్పటికి, సంవత్సరం క్రితం కొంతమంది తెలంగాణా నాయకులు ప్రతిపాదించిన "మేధావుల ఫార్ములా" రాజకీయ పరిష్కారం కంటె ఇది తక్కువగా వుండబోదని విశ్వసిస్తున్నారు.

ఈ సూత్రాన్ని గురించి శ్రీ చొక్కారావు తొలుత ప్రధానితో చర్చించారు. తరువాత శ్రీమతి గాంధి సూచనమేరకు శ్రీ జగజీవన్‌రామ్‌తోనూ, శ్రీ వి. నృసింహస్వామి తోనూ కూడా ఆయన ఈ సూత్రం గురించి చర్చలు జరిపారు.

హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. వి. వరంతోనే ఈ సూత్రం గురించి శ్రీ చొక్కారావు ప్రత్యేకంగా వివరంగా చర్చలు జరిపారు.

వచ్చే వారంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడకు వచ్చినప్పుడు ఈ సూత్రాన్ని గురించి కేంద్ర నాయకులు ఆయనకు తెలియజేస్తారని భావిస్తున్నారు.

ఈ సూత్రాన్ని గనుక ఈ సమస్యకు సంబంధించిన అన్ని వర్గాలు అంగీకరించినట్లయితే వచ్చే సంవత్సరం జరిగే అసెంబ్లీ ఎన్నికలలో అధికార కాంగ్రెసు — తెలంగాణా ప్రజాసమితి పోటీని నివారించవచ్చునని భావిస్తున్నారు. లోకసభ మధ్యంతరం ఎన్నికలలో అధికార కాంగ్రెసు తెలంగాణా ప్రాంతంలోని 14 స్థానాలలోను మూడు స్థానాలను మాత్రం గెలుచుకుంది.

1971 మే 17 సోమవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర వైశాఖ బహుళ సప్తమి
సప్తమి సా 2_31 శ్రవణం ఉ 8_21
వర్జ్యం సా 1_11 నుంచి 2_43 వరకు

1971 మే 18 మంగళవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర వైశాఖ బహుళ అష్టమి
అష్టమి సా 12_47 రవిష్ట ఉ 8_22
వర్జ్యం సా 3_04 నుంచి 4_33 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

నియంతలు, నియంతృత్వం

ప్రజాస్వామ్యంతో విసుగెత్తిన సందర్భాలలో కొందరు "దేశ పరిస్థితులను చక్కదిద్దడానికి కొంతకాలంపాటు సైనిక నియంతృత్వం నెలకొనా"లని కోరుకొనడం కద్దు. మన దేశంలో కూడా ఈ కోర్కెను కొందరు అక్కడక్కడ చెదురుగా వెల్లడిస్తున్నారు.

ఇట్టివారు ఒక ముఖ్య విషయాన్ని మరచిపోతూ వుంటారు. అది సైనిక నియంతృత్వమైనా, మరొక నియంతృత్వమైనా రమ్మన్నప్పుడు రావచ్చుగాని, పొమ్మన్నప్పుడు పోదు.

నియంతృత్వాన్ని నెలకొల్పిన వ్యక్తిని, అతడు బలహీనుడైతే, మరొకడు తొలగించవచ్చు అయితే, అప్పుడు వచ్చే మార్పు ఒక నియంత స్థానాన్ని మరొకడు ఆక్రమించడమే. పాకిస్తాన్‌లో అయూబ్ పోతే, అతడి స్థానంలో యాహ్యాఖాన్ తిష్ఠ వేయలేదా?

నియంత ఎవరిని శాసించినా, మృత్యువును శాసించలేడు కాబట్టి, అతడు కాలధర్మం చెందితే, అతడి స్థానాన్ని మరొక నియంత ఆక్రమించడం తరచు జరుగుతూ వుంటుంది. నాజర్ కాలధర్మం చెందిగా అతడి స్థానంలో సాదత్ ఈజిప్టులో పదవికి రాలేదా?

నియంతలకు స్వజన, పరజన భేదం లేదు. తమ పదవికి, తమ ప్రాబల్యానికి అడ్డుగా విలుస్తున్నట్లు తోస్తే, ఎవరినైనా వారు ఉపేక్షిస్తారు. తూర్పు పాకిస్తాన్‌లో [illegible] శిశువులు, వృద్ధులనే [illegible] తూర్పు పాకిస్తాన్‌లో [illegible] చుట్టిన యాహ్యాఖాన్ [illegible] టాంకులను, [illegible] ప్రయోగించడం లేదా? [illegible] నాయకత్వం విషయంలో తమకు ప్రత్యర్థులని తోస్తే, తమ సహచరులను [illegible] బాధించడానికి, కొన్ని సందర్భాలలో వారిని చంపడానికి సయితం నియంతలు మందిని పదవీచ్యుతులు వారల, పదిరోజుల [illegible] సహచరులలో ఎంత మందిని అరెస్టు చేయలేదు? ఎంత మందిని చంపలేదు? హిట్లర్, ముసోలినీ, స్టాలిన్‌లు అతీతులు ప్రారంభం కాలేదు; యనియం సాదత్, మావోలతో నియంతలు [illegible] కాబోవడం లేదు. ప్రజాస్వామ్యంపట్ల, [illegible] స్వామ్య జీవిత విధానంపట్ల, ప్రజాస్వామ్య విలువల [illegible] ఎప్పుడు ప్రజలలో పట్టుదల తగ్గుతుందో, ఎప్పుడు, అనాలోచితంగా వారు "కొంతకాలం పాటు నియంతృత్వం కావా"లని కోరుకొనడం ప్రారంభిస్తారో, అప్పుడు నియంతలు తలయెత్తుతూ వుంటారు అందువల్ల చివరికి కలలోనైనా కొంతకాలంపాటు నియంతృత్వం కావాలని కోరుకోరాదు.

వెనుకటి కాలంలో కంటె ఇప్పుడు నియంతలు నూరు రెట్లు, వెయ్యి రెట్లు ఎక్కువగా కాలూనడమేమి, కొట్టుకు తినడమేమి జరుగుతున్నది. ఇందుకు వలసిన సాధన సంపత్తిని సైన్యపువారి చేతిలో పెడుతున్నది. ఇంచుమించుగా ఒక శతాబ్దక్రితం నియంతలకు లేని టెలిగ్రాఫ్, టెలిఫోన్, రేడియో, విమానాలు, టాంకులు మొదలైనవి ఈనాడు వారి కున్నాయి. వాటివల్ల ఒక జెట్ ఫిస్‌కాన్‌కు, ఒక అటిల్లాకు, ఒక నెపోలియన్‌కు లేని శక్తి వారికి సిద్ధిస్తున్నది. ఈ సాధనాలను దయపెట్టడానికి వరి వ్యాపారం పెట్టడానికి సయితం వినియోగించుకొన గలుగుతున్నారు వ్యాపారాధికారం ఈ శక్తి వల్లనే ఇదివరలో హిట్లర్, ముసోలినీ, స్టాలిన్‌లు అతీతమానవులుగా, అవరి దేవతలుగా చెల్లగలిగారు; ఇప్పుడు మావో ఇదే విధంగా చెల్లిగలుగుతున్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్ని లోపాలున్నా, దానిలో ఎంత ఆలస్యం జరిగినా, కొంతవరకు అవినీతి, అక్రమ పక్షపాతం తప్పకపోయినా, నియంతృత్వం కంటె మానవత్వపు విలువలలో అది వంద రెట్లు, వెయ్యి రెట్లు మెరుగు. ఈ సంగతిని గుర్తించలేనివారే "కొంతకాలం పాటు నియంతృత్వం కావా"లంటారు.

ఎయిర్ ఇండియావారి అధునాతన విమానం

ప్రయాణం సుఖంగాను, వేగంగాను చేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది. పెరుగుతున్న వాణిజ్య, వ్యాపారాల దృష్ట్యా ప్రయాణ సౌకర్యాలు కూడా ఎక్కువయినాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎయిర్ ఇండియా వివిధ రాష్ట్రాల నగరాలను కలుపుతూ "వైకౌంట్", "కారవెల్", "డకోటా", "అవ్రో" "బోయింగు 707" విమానాలను ఉపయోగిస్తున్నది.

ఈ విమాన సర్వీసులు వేగం, ప్రయాణీకులకు ప్రత్యేక సౌకర్యాలు కలిగివున్నవి. ఈ దృష్ట్యా ఎయిర్ ఇండియా వారు అమెరికానుంచి "బోయింగు 747" కొనడానికి 1967 సంవత్సరంలో ఒడంబడిక చేసుకున్నారు. ఈ బోయింగు సర్వీసుల వల్ల ఎక్కువ మంది ఒకే కాలంలో వేగంగా సుఖంగా ప్రయాణం చేయవచ్చు.

బోయింగు—747 (ఎంపరర్ ఆఫ్ స్కై)

కిందటి నెల 18 వ తేదీన బొంబాయి కాంట్రాక్టు విమానాశ్రయంలో అనుకున్న కాలానికి "ఎంపరర్ ఆఫ్ స్కై"కు లక్షలాది ప్రజలచే హృదయస్వాగతం ఇవ్వబడింది. ప్రప్రథమంగా భారత విమానాశ్రయంలో వాణిజ్య ప్రయోజనాలకై బోయింగు 747 దిగడం జరిగింది.

సాంకేతిక వివరాలు

బోయింగు 747 బోయింగు 707 కన్న రెండున్నర రెట్లు పెద్దది. ఇందులో 346 మంది ప్రయాణీకులు ప్రయాణం చేయవచ్చు. 58 మంది మొదటి తరగతిలోను, 288 మంది ఎకానమి తరగతిలోను ప్రయాణం చేయడానికి వీలుగా నిర్మాణం జరిగింది. బోయింగు 747 నిడివి పొడవు 232 అడుగులు. ఎత్తు 64 అడుగులు కలిగివున్నది. ప్రయాణీకులు 20 టన్నులవైగా సామగ్రి తీసుకొని వెళ్ళవచ్చు. ఈ విమానం 4" ప్రాట్-వైట్ జి. టి. 9 డి. 3 ఎడక్స్ యంత్రాలతో అమర్చబడింది. ఇది ప్రపంచంలో ప్రవేశపెట్టిన యంత్రాలలో ఒకటి. ఎయిర్-ఇండియా 100 కోట్ల రూపాయలు వ్యయం చేసి వీటికి కావలసిన విడిభాగాల సేకరణ, భవనాల నిర్మాణం చేస్తుంది. బోయింగు—747 విమానాలను నాలుగింటిని ఖరీదు చేసింది. 1971 లో రెండింటిని, 1972 లో మరి రెండింటిని దిగుమతి చేసుకుంటుంది.

ఈ విమానం సుమారు ఎనిమిది కోట్ల రూపాయలు ఖరీదు చేస్తుంది. ఈ విమానాలను భద్రంగా వుంచడానికి "హాంగర్సు" నిర్మించాలి. 1970 నుంచి ఎయిర్-ఇండియా కాంట్రాక్టు విమానాశ్రయంలో 230 అడుగులు విడివి, 270 అడుగులు వెడల్పు, 92 అడుగులు ఎత్తుగల "హాంగర్సు" నిర్మాణం చేపట్టింది. ఎయిర్-ఇండియా 1970 లో ఈ విమానాలను నడపడంలోను, మరమ్మతు చేయడంలోను, ప్రత్యేక శిక్షణకై 10 వారాలపాటు వైమానిక నిపుణులను భారతదేశం నుంచి పంపి శిక్షణ ఇప్పించింది.

విమానం లోపలిభాగంలో అలంకరణ

శిల్ప, చిత్ర నైపుణ్యానికి ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కళాకృతితో లోపలిభాగం అలంకరించబడింది. జయపూర్‌లోని "హవా మహల్"లోని "జరోకా" రకం బాల్కనీలు ఏర్పాటుచేశారు. లోపలకు వచ్చే వెలుతురు వచ్చేటట్టు అర్ధచంద్రాకారంలో కిటికీలు ఏర్పాటుచేశారు. కిటికీల తలుపులపై "కృష్ణలీల" చిత్రాలు వేయబడ్డాయి. ముఖ్యంగా కృష్ణుడు వెన్న ముద్దలను దొంగిలించడం, గోపికలు నగిరి పర్వతాన్ని చిటికెన వ్రేలిపై నిలబెట్టడం, గోపికల వస్త్రాపహరణ చిత్రాలు కనులపండువుగా చిత్రింపబడ్డాయి. విశ్రాంతి తీసుకొనే హాలులో అజంతా గుహల చిత్రాలు రచించబడ్డాయి. ముఖ్యంగా విమానంలో ముకుళితహస్తాలతో, ఆప్యాయతగల చిరునవ్వుతో, నేవతే పరమార్థమనే నమ్మకంతో ప్రయాణికులను ఆహ్వానించే "నిరీహోవిదే" లను ఎన్నికచేశారు. బోయింగు 747 నిలాకాశంలో ప్రయాణం చేస్తున్నప్పుడు పెద్ద రాజమందిరంలో కూర్చున్నట్లుంటుంది.

వీనుల విందుగా, మైమరిపించే మృదుమధుర సంగీతం చెవి చేసిన ఏడు రకాల సంగీతంతో వినిపిస్తుంది. ప్రయాణాన్ని ఎంతో ఆహ్లాదకరంగా చేస్తుంది.

మొగల్, హిందూ శిల్పకళల్తో బోయింగు 747లకు నామకరణం చేశారు. "అశోక", "చంద్రగుప్త మౌర్య", "షాజహాన్", "అక్బర్" నామాలతో బోయింగు 747 విమానాలను పిలవనున్నారు. వారికి నాలుగుసార్లు మధ్యప్రాచ్యానికి, యూరప్, బ్రిటన్, అమెరికాలకు మూడుసార్లు ప్రయాణం జరుపుతుంది. అధిక శక్తివంతమైన భారీ విమానాలను ప్రవేశపెట్టడంతో ప్రయాణీకుల రద్దీ తప్పకుండా తగ్గుతుంది.

పెద్ద నగరాలలోవున్న విమానాశ్రయాలకు విదేశాలనుంచి వచ్చేవారికి, మనదేశంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చేవారికి అదనపు సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. సాంకేతిక రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న, విజ్ఞాన పరిజ్ఞానాలను అవగాహనతో పెట్టడానికి ఒక వంక ప్రయత్నిస్తూనే మున్ముందు కల్గబోవేగాన్ని అధిగమించి ప్రయాణంచేసే విమానాల రాకపోకల అవసరాలకనుగుణంగా ఎత్తుకాలు మన ప్రభుత్వం చేపట్టడం సంతోషదాయకం.

—డి. బాపయ్య.

అమెరికాలో నానాటికి పెరుగుతున్న నీగ్రోల ప్రాబల్యం

ముందు ముందు అమెరికాలో జాతుల మధ్య సంబంధాలు మరింత స్పర్థలతో కూడి వుండవచ్చునని [illegible] అంచనా వేస్తున్నారు. [illegible] నీగ్రో యువకులలో చదువులు, వాటితో పాటు ఆత్మ విశ్వాసం పెరుగుతూ వుండడంతో జాతి వివక్షతను మరింత గట్టిగా ఎదుర్కోవాలన్న వారి నిశ్చయం మరింత బలపడుతున్నది. ఇప్పటిలాగా వివాదంగా మార్పు జరగడం వల్ల చాలమందికి సహనం లేదు. కొద్దిమంది అతివాదులు హింసాకాండను, ద్వేషాన్ని కూడా ప్రబోధిస్తున్నారు. తెల్లవారికొరకై [illegible] అతివాదులున్నారు. ఈ అన్ని కారణాల వల్ల ముందుముందు స్పర్థలు పెరుగవచ్చునని వీరి ఊహ.

అయితే, దేశ రాజకీయ వ్యవస్థలో చురుకుగా పాలొంటున్న నీగ్రోల సంఖ్య బాగా పెరగడం ఈ పరిస్థితిలో ఒక ఆశాకిరణం వంటిది. వీరు దేశ రాజ్యాంగ వ్యవస్థకు అనుగుణంగా అనేక సందర్భాలలో తెల్ల [illegible] సహకారంతో మారు[illegible] పాలిస్తున్నారు. [illegible] నిర్వహణలో తమ ప్రాబల్యం [illegible] గుర్తుకుతున్నారు.

గత [illegible] ప్రారంభమైన కొత్త కాంగ్రెసు పార్లమెంట్సులో నీగ్రోలు 13 మంది వున్నారు. ఇం[illegible] కాంగ్రెసులో వచ్చిన మంది వు[illegible] నీగ్రో 12 మంది ప్రతినిధులు [illegible] ఒకరు సెనెట్ సభ్యులు. సెనెట్ [illegible] డబ్ల్యు. బ్రూక్స్ సెనెటర్స్ రాష్ట్రంనుంచి ఎన్నికయారు.

ఇదివరకటి కంటె ముగ్గురు ఎక్కువ మంది గెలిచారనే దానికంటే కూడా వీరిలో పలువురు శ్వేతజాతి అభ్యర్థులను ఓడించి గెలిచారనేది అతి కూడా తెల్లవారు అధిక సెనెట్ సభ్యులు. సెనెట్ [illegible] డబ్ల్యు. బ్రూక్స్ సెనెటర్స్ రాష్ట్రంనుంచి ఎన్నికయారు.

1965 కు ముందు [illegible]లలో ఎన్నికలలో అభ్యర్థుల జాబితాలను చూస్తే సర్వసాధారణంగా [illegible] తెల్లవారి పేర్లే వుండేవి. ఈనాడు [illegible] పత్రాలమీద తెల్ల, నల్ల అభ్యర్థుల పేర్లు కలగాపులగంగా కనపడుతున్నాయి.

ఈ సారి కొత్తగా అడుగుపెట్టిన [illegible] నీగ్రోలో రాబర్ట్ సి. టెంప్లిన్ అనే యువకుడు కాలిఫోర్నియాలో అయిదుసార్లు గెలిచారనేది [illegible] అతి కూడా తెల్లవారు అధిక సంఖ్యలో వుండడం తెల్లవారి ఇక్కడ గమనించదగిన విషయం.

ఈ ఎన్నిక ఫలితంగా శ్రీ రైల్స్ కాలిఫోర్నియా యూనివర్సిటీ పాలకమండలిలో సభ్యులు అవుతారు. రాష్ట్రంలోని స్టేట్ కాలేజీలన్నిటిలోను ఒక ట్రస్టీ అవుతారు. రాష్ట్ర విద్యా శాఖలో ఒక కార్యదర్శిగా, ఎగ్జిక్యూటివ్ అధికారిగా హూ ఈయన పదవులుపొందుతారు.

ఏకాభిప్రాయం డెట్రాయిట్ నగర మేయర్ పదవికి కొద్ది ఓటుతో ఓడిపోయిన నీగ్రో రిచర్డ్ అర్జిన్ ఈ సారి మిషిగన్ రాష్ట్రానికి సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా పెద్దమెజారిటీతో గెలిచారు.

97 రాష్ట్రాల శాసనసభలకు 185 మంది నీగ్రోలు ఈ సారి ఎన్నికైనారు. (1962 లో

విలియమ్ గార్డన్

దేశం మొత్తంమీద రాష్ట్ర శాసనసభలో వీరి సంఖ్య 52 మాత్రమే) అన్నిటికంటె ఇలినాయ్ రాష్ట్ర శాసనసభకు ఎక్కువ మంది (20) నీగ్రోలు గెలిచారు. [illegible] సిటీగిన్. ముజారి రాష్ట్ర సభలకు ఒక్కొక్కరు [illegible] మంది గెలిచారు. [illegible] దానికి [illegible] మంది గెలిచారు. [illegible] అమెరికా [illegible] 19 [illegible] ఎన్నికలు తరిగిన పద కొండులో [illegible] 19 [illegible]లలో ఇప్పుడింకా అమెరికా [illegible] అసలు [illegible] సభ్యుడుకూడా లేని రాష్ట్ర శాసనసభలున్నాయి ఒక్కటే.

దక్షిణాది రాష్ట్రాలలో క్రమేపీ నీగ్రోలు రాజకీయంగా మంచిబలం, పలుకుబడి సంపాదించుకొంటున్నారు. 1965 లో వోటింగు హక్కుశాసనం వచ్చినతరువాత దక్షిణాది రాష్ట్రాలలో నీగ్రోలలో చాలమందికి వోటు హక్కు లభించింది. దీనితోపాటు పరిపాలన సౌకర్యాలు కూడా లభించాయి.

అసలు ఈనాడు దక్షిణాది రాష్ట్రాలలో జాతి సంబంధాల తూనుమే మారిపోతున్నది. ఈనాడు దాదాపు పదింట ఆరుగురు దక్షిణాది ప్రజలు మహానగరాలలో నివసిస్తున్నారు. 30 ఏళ్ళనాడు పదింట నలుగురు మాత్రమే అలా వుండేవారు. బస్తీకు హెచ్చుగా తరలి పోతున్నది నీగ్రోలే. ఒకప్పుడు వీరు ప్రధానంగా వ్యవసాయ పనులలో వుండేవారు. దక్షిణాది నగరాలలో అట్లాంటాలో (49 శాతం) న్యూఆర్లియన్స్‌లో (42 శాతం) డెట్రాయిట్‌లో (50 శాతం) హ్యూస్టన్‌లో (33 శాతం) నీగ్రోలు వున్నారు.

ఇలా బస్తీలకు తరలిరావడం వీరిలో అశాభావాన్ని పెంపొందించింది. కాగా, పలువురు నీగ్రోలు తమ స్వగ్రామాలలోనే వుండి సమాన హక్కులకోసం పోటుద్వారా పోరాటం సాగిస్తున్నారు.

అలబామా రాష్ట్రశాసనసభకు ఇద్దరు నీగ్రోలు ఎన్నికైనారు. వీరిలో ఒకరు గవర్నర్ జార్జ్ వాలెస్ వుంటున్న నియోజకవర్గంలో గెలిచారు. ఈ రాష్ట్రంలో రెండేళ్ళ క్రితం మేకన్ కౌంటీనుంచి నీగ్రోలు పరిషత్‌గా ఎన్నుకొన్నప్పుడు అదొక పెద్దవార్త. కాగా, ఈ ఏడు, మరిముగ్గురు నీగ్రోలు పరిషత్‌గా ఎన్నికైనారు.

దక్షిణాది రాష్ట్రాలలో ఎనిమిదిమంది [illegible] కమిషనర్లుగా, 20 మంది స్కూళ్ళ బోర్డుల సభ్యులుగా, పదిమంది మున్సిఎల్ [illegible] సభ్యులుగా [illegible] ఎన్నికైనారు. [illegible] రాష్ట్రాలలో మొత్తం 800 మంది నీగ్రోలు రాజకీయ పదవులకు పోటీచేసి, 114 మంది గెలిచారు. [illegible] అమెరికా అంతర్యుద్ధానంతరం ఇంత [illegible] విజయం ఇదే.

దక్షిణాది నగరాలలో ఈనాడు 22 మంది నీగ్రోలు మేయర్లుగా వున్నారు. దేశం మొత్తంమీద నీగ్రో మేయర్ల సంఖ్య 105.

దేశం మొత్తం ఎన్నికద్వారా లభించే ఉద్యోగాలలో 1500 మంది నీగ్రో లున్నారు. కాగా, దక్షిణాది రాష్ట్రాలలో 665 మంది వున్నారు. 11 దక్షిణాది రాష్ట్రాలలోను నీగ్రో వోటర్ల సంఖ్య 1968 తరువాత 2.12.000 మంది ఎక్కువ అయింది. ఈనాడు దక్షిణాదిన మొత్తం నీగ్రో వోటర్ల సంఖ్య 3,24 000. ఎదేళ్లనాడు వీరి సంఖ్య దీనిలో సగం మాత్రమే ఉండేది. దేశం మొత్తం మీద నీగ్రో వోటర్లు 80,00,000 మంది వున్నారు.

సాదిక్ ఆలీ ఎన్నిక

([illegible] పేజీ తరువాయి)

[illegible] కాలంగా కాంగ్రెసు సంస్థకు సేవ [illegible]స్తున్నవారు వెనుకవుండి, కొత్తవారికి అవకాశం యివ్వాలని శ్రీ సంజీవరెడ్డి [illegible]గారించారు.

వర్కింగ్ కమిటీనుంచి పాతవారి నందరిని తొలగించే సాహసాన్ని శ్రీ సాదిక్ ఆలీ ప్రదర్శించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

రాజకీయ, ఆర్థిక తీర్మానంపై చర్చ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, "మన కొందరు వ్యక్తిగతమైన అభిమానాలను, దురభిమానాలను అభివృద్ధిపరచుకొన్నారు. పంచుకు, దేశానికి మంచిచేయడంలో ఈ అభిమానాలు, దురభిమానాలు అడుగా వున్నాయి. అందుచేత, పార్టీ అధ్యక్షునికి పూర్తి స్వేచ్ఛనిద్దాము. అయినప్పటికీ పతతీరిదుకొచ్చే పర్యవసాన స్వప్రయోజనాలు" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

రామసుబగ సింగ్ వ్యాఖ్య

పాత కాంగ్రెసు అధ్యక్షపదవికి శ్రీసాదిక్ ఆలీ ఎన్నికపై డాక్టర్ రామసుబగ సింగ్ వ్యాఖ్యానిస్తూ, తన వారసుని నియమించలేక దానికి తన కిచ్చిన అధికారాలను పార్టీ అధ్యక్షులు వినియోగించుకొన్నారు అని అన్నారు. తత్ఫలితం విశ్వజనీనంగా శ్రీ సంజీవరెడ్డి ఏర్పడ్డారు.

ఈనాడు అధ్యక్షుడిగా శ్రీ కామరాజ్ అధిష్ఠించారు. అయన అనుసరించిన పార్టీ విధానం చేయడానికి తోడ్పడగలరని శ్రీకామరాజ్ అన్నారు.

శ్రీ సాదిక్ ఆలీ ఎన్నిక పట్ల టీపీఆర్, యు. పి. ప్రతినిధులు అసంతృప్తిని వ్యక్తపరచారు. డాక్టర్ రామసుబగ్ సింగ్‌తో విభేదిస్తున్న శ్రీ మురార్జీ దేశాయి సంతృప్తి వరచడానికి శ్రీ సాదిక్ ఆలీని పార్టీ అధ్యక్షునిగా చేశారని యు. పి. టీపీఆర్ ప్రతినిధులు బాహాటంగా విమర్శిస్తున్నారు.

యు. పి. పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ నారాయణ్ కిషోర్ సమావేశం నుంచి నిరసనగా వెళ్ళిపోయారు. రాజకీయ తీర్మానానికి ప్రతిపాదించిన సవరణను కూడ అయన ఉపసంహరించుకొని, సమావేశానికి హాజరు కాలేదు.

అయితే, పాత కాంగ్రెసు సంస్థను కైవసం చేసుకొనడానికి డాక్టర్ రామసుబగ్ సింగ్ అనుయాయులు పథకాలను సిద్ధంచేస్తున్నారు. శ్రీ సాదిక్ ఆలీ ఎన్నిక [illegible] కాలికమైనదని, డాక్టర్ రామసుబగ్ సింగ్ పార్టీ అధ్యక్షులుగా వచ్చే పార్టీ మహాసభలో ఎన్నిక జాగలరని వారు పేర్కొంటున్నారు.

శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రసంగం

శ్రీ సాదిక్ ఆలీ ప్రసంగం తరువాత శ్రీ ఎస్. కె. పాటిల్ మాట్లాడుతూ, అన్ని రకాల పత్రికలను, బిందలను ఎదుర్కొని, శ్రీ నిజలింగప్ప కడచిన మూడు సంవత్సరాలుగా కాంగ్రెసు అధ్యక్షులుగా చేసిన సేవలను ప్రతినిధుల తరఫున, తన తరఫున అభినందించారు.

ఇట్టి అగ్నిపరీక్షలను మరే కాంగ్రెసు అధ్యక్షుడు ఎదుర్కొనలేదని అన్నారు.

శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు అధ్యక్షుడిగా విజయవాడనుంచి అయన వలహా సంప్రతింపులు ఎల్లప్పుడు లభించగలదని ఆశాభావాన్ని శ్రీ పాటిల్ వ్యక్తపరచారు.

శ్రీ ఎస్. కె. పాటిల్ కంటినీడు విడుతూ "మీరు ఈ చేతానికి ఇచ్చిన దానికి ఈదేశం ఎన్నడు మిమ్మలను విస్మరించదు" అని అన్నారు.

అప్పుడు శ్రీ సాదిక్ ఆలీ శ్రీ నిజలింగప్పకు పుష్పమాలలందార్పణ చేశారు.

శ్రీ మురార్జీ దేశాయ్ వ్యాఖ్య

పార్టీ నాయకత్వం విషయంలో తీవ్రమైన అభిప్రాయభేదాలు తలెత్తి వుంటేనవి, అయితే శ్రీ సాదిక్ ఆలీ అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థిగా కావడం తనకుహర్షదాయకంగా వుందని అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షపదవిని స్వీకరించినందుకు శ్రీ సాదిక్ ఆలీ తీవ్ర వైముఖ్యాన్ని ప్రదర్శించినట్లు అయనకు సన్నిహితంగా వుండే వర్గాలద్వారా తెలియవచ్చింది.

పార్టీ అధ్యక్షపదవికి శ్రీ సాదిక్ ఆలీ పదుమిత్తమైన అభ్యర్థిగా శ్రీ ఎస్.ఎన్. మిశ్రా పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షపదవికి పోటీ చేయాలని సంకల్పించినప్పుడు ఈ గురించి శ్రీ మిశ్రా కూడా వున్నారు.

చెకోస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ

కొత్త నాయకత్వం

ప్రాగ్, మే 16 — స్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శిగా శ్రీ జోసెఫ్ లెన్హార్డ్ నేడు తిరిగి ఎన్నికైనారు.

బ్రాట్‌స్లావాలో మూడు రోజులుపాటు జరిగిన స్లోవాక్ పార్టీ మహాసభ సమ్మేళనం సమావేశంలో పార్టీ నాయకత్వానికి ఎన్నికలు జరిగాయి.

ప్రాగ్‌లో మే 25 వ తేదీన చెకోస్లొవాక్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ ప్రారంభమవనుంది. వస్తున్నదని అన్నారు.

కేరళలో పీరెడ్డి ఫ్యాక్టరీని వెంటనే పారిశ్రామికాభివృద్ధి సంస్థకు కేంద్రం అనుమతి విచ్చినట్టు మంత్రి శ్రీ బలరామ్ ప్రకటించారు.

బంగ్లాదేశ్‌లో పాకిస్తాని చర్య

అస్సాం అర్థిక మంత్రి శ్రీ త్రిపాఠి విమర్శ

షిల్లాంగ్, మే 16 — ఉద్దేశపూర్వకంగా లక్షలాది ప్రజలను ప్రభుత్వ యంత్ర ద్వారా ఒక దేశంనుంచి మరొక దేశంలోకి తరలించడం, ఆ దేశంపై యుద్ధం జరపడంతో సమానమని అస్సాం ఆర్థిక మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠి అన్నారు.

కిన్న ఇక్కడ చేసిన ఒక ప్రకటనలో, ఈ పనిని పాకిస్తాన్ చేస్తున్నదని శ్రీత్రిపాఠి తెలియజేశారు.

ఈ సమస్యకు పరిష్కారమైన పరిష్కార మార్గం శరణార్థులు సురక్షితంగా ఇళ్ళకు వెళ్ళడానికి వీలైన పరిస్థితులను కల్పించడమేనని ఆయన అన్నారు.

ఎగుమతి దిగుమతి వాణిజ్యం

దళలవారిగా జాతీయం: కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

కోయంబత్తూర్, మే 16 — ప్రభుత్వరంగ సంస్థలకు అనుగుణంగా ఎగుమతి, దిగుమతి వాణిజ్యాన్ని దళలవారీగా జాతీయం చేయడం జరుగుతుందని ప్రధానశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ వెల్లడించారు.

ప్రభుత్వం ఎగుమతి, దిగుమతి వాణిజ్యాన్ని నిర్వహించే సామర్థ్యంగల సంస్థను ఏర్పాటుచేసినప్పటికంటె ఈ రంగంలో జాతీయకరణ అమలులోకి రాగలదని అయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

అయితే కొన్ని రకాల ఎగుమతి, దిగుమతి వాణిజ్యాన్ని ప్రభుత్వం జాతీయం చేయదని అయన అన్నారు.

తూర్పుబెంగాలీ శరణార్థుల రాకవలన ప్రజాశాంతి అమలులో చిక్కులు ఎదుర్కొనవలసి వస్తున్నదని అన్నారు.

అధికారానికి ఈజిప్టులో అంతఃకలహం

ప్రెసిడెంట్ సాదత్ తన ప్రత్యర్థుల కుట్రను భగ్నం చేసినట్టు వెల్లడి

కయిరో, మే 16 —

ఈజిప్టులో అధికారం కోసం జరిగిన అంతఃకలహంలో ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ విజయాన్ని పొందిన సూచనలు స్పష్టంగా కానవస్తున్నాయి

మాజీ మంత్రులు తనను పదవీచ్యుతుని కావించడానికి పన్నిన కుట్రను భగ్నం చేసినట్టు నిన్న రాత్రి ప్రెసిడెంట్ సాదత్ ప్రకటించారు

మాజీ రక్షణమంత్రి జనరల్ మహమ్మద్ ఫౌజీ గృహనిర్బంధంలో వుంచినట్టు ప్రెసిడెంట్ సాదత్ ప్రకటించారు

మరికొద్దిమంది మాజీ మంత్రులను కూడా నిర్బంధంలోకి తీసుకొనవున్నట్టు అయన సూచించారు.

అరబ్ సోషలిస్టు యూనియన్‌లో సమూలమైన మార్పులు ప్రవేశపెట్టినట్టు శ్రీ సాదత్ పిల్లడించారు.

మాజీ ప్రెసిడెంట్ అలీ సబ్రీ నుంచి పార్టీపై పూర్తి అధికారాన్ని పూర్తిగతం చేసికొన్నట్టు అయన తెలియజేశారు.

అయిదుగురు ఉన్నత అధికారులకు ఉద్వాసన

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సమాచార శాఖ ఉపకార్యదర్శి శ్రీ మాబిర్ హాఫెజ్ సమేతంగా సమాచార శాఖకుచెందిన అయిదుగురు ఉన్నతాధికారులను పదవులనుంచి తొలగించినట్టు నిన్న రాత్రి మధ్య ఆసియా వార్తా సంస్థ ప్రకటించింది.

ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ ఏర్పాటు చేసిన కొత్త ఈజిప్షియన్ మంత్రివర్గం బుధవారం సమావేశం కానున్నట్టు వెల్లడించింది.

ఈజిప్టు కొత్త రక్షణమంత్రి జనరల్ మహమ్మద్ అహ్మద్ సాదెక్ నిన్నరాత్రి మాట్లాడుతూ, ప్రెసిడెంట్ అన్వర్ సాదత్‌కు సాయపడటంలో పూర్తిగా బలపడుతున్నట్టు ప్రకటించారు

అవసరమైతే బలప్రయోగంద్వారా ఇజ్రాయెలీ ఆక్రమిత భూభాగాలను విముక్తి కావించడానికి తాము సంసిద్ధంగా వున్నట్టు అయన పునరుద్ఘాటించారు.

లోకసభకు సుబ్రహ్మణ్యం పోటీ

కొయంబత్తూరు, మే 16 — కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కోయంబత్తూరు నుంచిగాని, కృష్ణగిరి నుంచిగాని కనకిక పోటీ చేయవచ్చు

ఈ విషయమై రానున్న మూడు రోజులలో నిర్ణయాన్ని గైకొనగలమని శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

గుర్తి తాలూకా గ్రామంలో ఒకని హత్య

హైదరాబాద్, మే 16 — అనంతపురం జిల్లాలోని గుర్తి తాలూకా దరూరు గ్రామంలో మొన్న ఒకరు హత్యచేయబడినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. నలుగురు వ్యక్తులు కత్తులుకటారులతో అరికాచి అతనిని హత్య చేశారని అ వర్తమానంలో పేర్కొనబడింది.

గుజరాత్‌ల అధికార కాంగ్రెసు పార్టీ పరిస్థితి

ఉన్నతస్థాయి సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, మే 16 గుజరాత్‌లోని రాజకీయ పరిస్థితి అధికార కాంగ్రెసు పార్టీ పరిస్థితిని గురించి నిన్న ఇక్కడ జరిగిన అధికారకాంగ్రెసు నాయకుల ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.

అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యగారు, ఇందు ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎం. డి. శర్మ, శ్రీ చంద్రజీత్ యాదవ్, పర్యటకశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గత వారం ప్రారంభంలో ఇక్కడకు వచ్చిన గుజరాత్ పార్టీ నాయకులు శ్రీ చిమన్ లాల్ పటేల్, శ్రీ గంగారామ్ రాజల్ వచ్చే ఎన్నికలదృష్ట్యా రాష్ట్రంలో పార్టీ పరిస్థితిని ఎటిద్దం చేయవలసిన అవసరం గురించి కేంద్ర నాయకులకు నొక్కివక్కాణించినట్టు తెలుస్తున్నది. అదేంటో ఎన్ని కలు ఎప్పుడు జరిగేది ఇంకా నిర్ణయించలేదు.

ఆ రాష్ట్రంలో పార్టీ ఎదుర్కొంటున్న సమస్యను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడానికి, లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్యపై వచ్చి

సమ్మె పరిష్కారానికి ముఖ్యమంత్రిపై వత్తిడి

శాసనసభ్యులకు తెలంగాణా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనర్ విజ్ఞప్తి

మే 22 వ తేదీలోగా ఒప్పందం సాధించకపోతే పరిణామాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని మండలి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 16—

ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం ఆమోదించే విధంగా ముఖ్యమంత్రిపై వత్తిడితేవాలని తెలంగాణా ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనర్ శ్రీ జి. రామచంద్రారెడ్డి ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగులు సామాన్య విధితో సంబంధం ఏర్పరచుకునే విధంగా వారికి సమ్మెపరిస్థితి తెలియచేసేందుకు మే 17 వ తేదీ నుంచి 23 వరకు "మాస్ కాంటాక్ట్ వారం" పాటించాలని తెలంగాణా సంయుక్త కార్యాచరణ మండలి విజ్ఞప్తి చేసింది.

మే 21వ తేదీన దేశ వ్యాప్తంగా "ఆంధ్ర దే" జరపాలని నిర్ణయించినందుకు మండలి హర్షం వ్యక్తపరిచింది.

తమ కోరికలను సాధించుకొనేందుకు చివరివరకు పోరాడడానికి ఉద్యోగులందరు స్థిర నిశ్చయంలో వున్నారని ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్ట కోసం ప్రాణులాడక ఉద్యోగుల నాయకులతో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

మే 22 తరువాత చివరిదశ పోరాటం

మే 22 వ తేదీ లోపల తమ కోరికలను అమోదించక పోతే ఆటుతరువాత ఏర్పడే పరిణామాలకు ప్రభుత్వమే భాధ్యత వహించవలసి వుంటుందని తెలంగాణా ఉద్యోగుల సంఘం కార్యవర్గం నేడు హెచ్చరించింది.

తమ కోరికలను సాధించుకోవేందుకు ఉద్యోగులు "చివరిదశ పోరాటం" సాగించవలసి వస్తుందని కార్యవర్గం హెచ్చరిక చేసింది.

గత అయిదు వారాలుగా జరుగుతున్న ఉద్యోగుల సమ్మెను సమీక్షించే నిమిత్తం కార్యవర్గం నిన్న సమావేశమై కూలంకషంగా చర్చించింది.

ఉద్యోగుల కోర్కెలను నెరవేర్చడానికి అవసరమైన మార్గాలను అన్వేషించే నిమిత్తం ముఖ్యమంత్రికి, ప్రధాన కార్యదర్శి తదితర కార్యదర్శులు తోడ్పడాలని సిద్ధపడినప్పటికి, ముఖ్యమంత్రి మొండివైఖరితో వుండడంవల్ల కార్యవర్గం తీవ్రమైన విచారం వెలిబుచ్చిందని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ రామమబ్బారావు తెలియజేశారు.

ఉపాధ్యాయ సంఘం విమర్శ

ఉద్యోగుల కోరికలపట్ల ప్రజలు సానుభూతితో వుండగా ప్రభుత్వం మొండి వైఖరిని అవలంబించడం వల్ల విమర్శిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నగర శాఖ నేడొక ప్రకటన చేసింది.

మే 22 వ తేదీ లోపల ఉద్యోగులతో గౌరవమైన ఒప్పందాలు కుదుర్చుకోవాలని చేకపోతే తరువాత పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని నగర శాఖ కార్యదర్శి శ్రీ బి. ఎస్. గోపాల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

మండి పార్లమెంటరీ నియోజకవర్గంలో పోలింగ్

సిమ్లా, మే 16— మండి పార్లమెంటు నియోజకవర్గంలోని చంబలోయలోని కొన్ని భాగాలలో, లగూల, కిలిరీ, కినెర్ ప్రాంతాలలో నేడు పోలింగ్ మందకొడిగా జరిగింది.

మధ్యాహ్నం కొద్దిగా ఓటర్ల సంఖ్య పెరిగినప్పటికి ఓటింగ్ మొమ్మరంగా మాత్రం జరుగుతోందని ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. మార్చిలో ఈ ప్రాంతాలు మంచుతో కప్పబడి వున్నందున పోలింగ్ జరగలేదు.

నర్సుల ట్రెయినింగ్ అలవెన్స్ హెచ్చింపు

న్యూఢిల్లీ, 16—కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణశాఖ అగ్రిలరీ నర్స్ మిడ్ వైవ్స్ ట్రెయినింగ్ అలవెన్సును నెలకు 60 రూపాయల నుంచి 75 రూపాయలకి హెచ్చించింది.

దేశవ్యాప్తంగా 801 కేంద్రాలలో శిక్షణ పొందుతున్న అయిదువేల మంది అగ్రిలరీ నర్స్ మిడ్ వైవ్స్ దీనివల్ల ప్రయోజనం పొందుతారు.

(1వ పేజీ తరువాయి)

గుర్తించగలదా అని అడిగిన ప్రశ్నకు ప్రధాని సమాధానం ఇవ్వలేదు.

శరణార్థులు తిరిగి తమ స్వస్థలాలకువెళ్ళడానికి అనువైన వాతావరణాన్ని పాకిస్తాన్ సృష్టించడానికి ఇండియా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తున్నదని ప్రధాని అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులలో కొందరిని ఇతర రాష్ట్రాలకు పంపగలమని ప్రధాని అన్నారు.

ఇండియాలో తమ స్నేహితులు, బంధువులతో వున్న శరణార్థులకు రేషన్ కార్డులు జారీచేయరని, ఇండియాలో వారు కొద్దికాలం పాటు వుండగలరని, తిరిగి తూర్పుబెంగాల్ వెళ్ళగలరని ప్రభుత్వం భావిస్తున్నదని ఆమె అన్నారు.

ఇంతకుపూర్వం హల్దిబరీ, దేవాగంజ్ వద్ద శరణార్థులను వుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ, ఆంతరంగిక సమస్యగా పాకిస్తాన్ పేర్కొంటున్న సమస్య ఇండియాకు పెద్ద సమస్యగా మారిందని అన్నారు.

"మీరు కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చింది. మీరు ముజిబుర్ రహమాన్‌ను సమర్థించినందుకు మీరు మీ దేశాన్ని విడిచి రావలసి వచ్చింది" అని ప్రధాని అన్నారు.

శరణార్థులకు ఇండియా పూర్తి సహాయం చేస్తుందని, "మాకు మా సమస్యలున్నాయి. వీటి వలన సహాయ కార్యక్రమాలకు కొంత అవరోధం ఎర్పడవచ్చు" అని అన్నారు.

మూకుమ్మడి హత్యాకాండ ద్వారా తూర్పు బెంగాల్‌లో బెంగాలీలను మైనారిటి వర్గంగా చేయాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని "అయితే మీరు సాహసోపేతులు, మీకు ఆత్మవిశ్వాసం వుంది. చివరికి విజయం మీదేననే విశ్వాసం నాకున్నది" అని ప్రధాని అన్నారు.

ఇండియాలో మతకలహాలను రెచ్చగొట్టాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని ప్రధాని హెచ్చరించారు. మత సామరస్యాన్ని పరిరక్షించాలని ఆమె శరణార్థులను, స్థానిక ప్రజలను విజ్ఞప్తి చేశారు.

ఇండియాకు కూడా ఆంతరంగిక సమస్యే

తూర్పు బెంగాల్‌లో యుద్ధం పాకిస్తాన్ ఆంతరంగిక సమస్య మాత్రమే కాదు, ఇండియా ఆంతరంగిక సమస్య కూడా నని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

శరణార్థుల శిబిరాలను సందర్శించి వచ్చిన తరువాత పత్రికా విలేకరులతోమాట్లాడుతూ తూర్పు బెంగాల్‌లో మా మూలు పరిస్థితులు నెర్పడేవరకు శరణార్థుల మంచి చెడులు చూస్తారని ఆమె చెప్పారు.

"వారిని సరిహద్దు ఆవలికి నెట్టివేయ లేకుండా!" అని ఆమె అన్నారు.

శరణార్థుల సమస్య అర్థిక, రాజకీయ సంబంధమైనదని ఆమె అన్నారు.

బంగ్లాదేశ్ ప్రజలు స్వాతంత్ర్య సాధన కోసం ఎంతటివారైనా త్యాగాలు చేయవలసి వుంటుందని, మరింత నమ్మకంగా పని చేయవలసి వుంటుందని ఆమె అన్నారు.

భారతీయ భూభాగంపై పాక్ సైనికుల కాల్పులు

ముగ్గురు మృతి

అగర్తలా, మే 16— అగర్తలా పట్టణానికి సమీపంలోని భారతీయ గ్రామాలపై పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పులలో ముగ్గురు మరణించారు. వారిలో హెచ్చుమంది తూర్పు బెంగాల్ శరణార్థులు.

మరణించిన వారిలో పల్లి,పసిపిందుకూడా వున్నారు.

పాకిస్తాన్ సైనికులు అగర్తలాకుసమీపంలోని గదారియా గ్రామంపై కాల్పులు జరిపారు. కడచిన రెండు రోజులలో రెండు సంఘటనలు జరిగాయి. పాకిస్తాన్ సైనికుల కాల్పుల వలన భారత భూ భాగంలో పొలం దున్నుతున్న రైతు మరణించాడు.

20 మంది పాక్ సైనికుల వధ

కొయిర్ సరిహద్దు స్థావరంవద్ద జరిగిన పోరాటంలో

బజర్‌ఘాట్, మే 16— బంగ్లాదేశ్‌లోని కొయిర్ సరిహద్దు స్థావరంవద్ద జరిగిన పోరాటంలో కనీసం 20 మంది పాకిస్తాన్ సైనికులను బంగ్లాదేశ్ విమోచన దళాలు వధించాయని సరిహద్దుకావలినుంచి వస్తున్న సమాచారం ద్వారా తెలియవచ్చింది.

పాకిస్తాన్ సైన్యానికి చెందిన మూడు జీపులను కూడా విమోచన దళాలు స్వాధీన పరచుకొన్నాయి.

యాజ్ బెస్టాస్ షీట్ పథగా ఇంటికి నష్టం

ఒక స్త్రీకి తీవ్రమైన గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 16—మలక్ పేట లోని ఒక ఇంటి కప్పు యాజ్ బెస్టాస్ షీటు నిన్న పెనుగాలి సందర్భంలో ఎగిరి వచ్చి ప్రక్క ఇంటిపైపడగా ఆ యింటికి నష్టం కలిగింది. ఇంటిలోని వారికి గాయాలు తగిలినవి.

తీవ్రమైన గాయాలు తగిలిన ఒక స్త్రీని ఆస్పత్రిలో చేర్చారు.

నాటకాల పోటీ ఫలితాలు

హైదరాబాదు, మే 16 — భారత జాతీయ రంగస్థల 20వ వార్షికోత్సవాల సందర్భంగా ఇటీవల జరిగిన నాటక పోటీలలో కళాప్రియ సమితివారు ప్రదర్శించిన "వైకుంఠ పాళి" నాటకం ఉత్తమ ప్రదర్శనంగా ఎన్నుకోబడినది.

ఆర్.టి.సి. ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ వారు ప్రదర్శించిన "వలయం" నాటకం ద్వితీయ స్థానం పొందినది.

శ్రీ పెమ్మరాజు భానుమూర్తి రచించిన ఒక విద్ర రెండు కళ్ళు నాటకంలో నటించిన శ్రీ సి. హెచ్. రామచంద్రరావు ఉత్తమ నటుడుగాను, 'వైకుంఠపాళి' నాటకంలో నటించిన కుమారి రాధ ఉత్తమ నటిగాను, శ్రీ ఎం. ఎస్. ప్రభుదాసు ఉత్తమ విదూషకుడుగాను ఎన్నికయ్యారు.

వలయంలో నటించిన శ్రీ ఎం. లక్ష్మి పతి ఉత్తమ సహాయనటుడుగాను ఒక విద్ర, రెండు కళ్ళు నాటకంలో నటించిన కుమారి రాజకుమారి ఉత్తమ సహాయ నటిగాను ఎన్నికయ్యారు. వలయం నాటకానికి దర్శకత్వం వహించిన శ్రీ ఎస్. కె. ఆంజనేయులుకు ఉత్తమ దర్శకుని బహుమతి లభించింది.

పాత కాంగ్రెసు అధ్యక్ష పదవికి నల్లూరి పోటీ

డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, పి. సి. చందర్, రవీంద్రవర్మ, ఎస్.ఎస్.మిశ్రాల నామినేషన్‌లు

ఏకగ్రీవ ఎన్నికకు అగ్రనాయకుల ప్రయత్నాలు

ముస్సీనగర్, మే 15—

పాత కాంగ్రెసు అధ్యక్ష పదవికి పోటీచేయడానికి నల్లూరు నామినేషన్‌లు దాఖలుచేశారు. వీరిలో ఎవరు తమ నామినేషన్ ఉపసంహరణకు సిద్ధంగా లేరు.

పదవీ విరమణ చేయనున్న శ్రీ నిజలింగప్ప నేటి సాయంత్రం వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో చర్చలు ప్రారంభించారు.

అధ్యక్ష పదవికి నామినేషన్‌లు దాఖలు చేసిన అభ్యర్థులు: డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్, డాక్టర్ పి. సి. చందర్, శ్రీ వీరేంద్ర వర్మ, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా.

కార్యవర్గం సభ్యులమధ్య ఏకాభిప్రాయం సాధించడం ద్వారా తన వారసుని నిర్ణయించడానికి నిజలింగప్ప చేసిన కృషి అంతా విఫలమైనది. ఇప్పుడు అధ్యక్షపదవికి నల్లూరు నామినేషన్‌లు దాఖలుచేశారు. నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ముగిసినప్పటికీ ఎవరూ ఉపసంహరించు కోలేదు.

ఈ క్లిష్ట దశలో పార్టీ సమైక్యంగా లేదన్న భావం ప్రజలలో కలగరాదని,అందువల్ల పార్టీకి ఎవరు నాయకత్వం వహించాలన్న విషయమై ప్రతినిధులు పరస్పరం సంప్రతింపులు జరుపుకొని నిర్ణయించాలని కొంతమంది సూచిస్తున్నారు.

అగ్రనాయకులు నాలుగు రోజుల క్రితం ఇక్కడికు వచ్చినప్పటి నుంచి అధ్యక్షుని ఎన్నికను గురించి విస్తృతంగా సంప్రతింపులు జరిపారు. వ్యవహారాలను కొద్దిమంది మాత్రమే నిర్ణయిస్తారన్న అభిప్రాయం కలగకుండా నివారించడానికి ఈ చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ అసంతృప్తులు, ఆయన నామినేషన్ ఎట్టి పరిస్థితులలో ఉపసంహరించుకోనరాదని పట్టుబడుతున్నారు.

కార్యవర్గంలో ఎక్కువమంది డాక్టర్ పి. సి. చందర్‌కు సముఖులుగా వున్నట్టు తెలుస్తున్నది.

తన వారసుడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి శ్రీ నిజలింగప్ప చేసిన కృషి విఫలం కావడంవల్ల వర్కింగ్ కమిటీ సీనియర్ సభ్యులు చలువుడు కొద్దిగా బాధపడుతున్నప్పటికి, అసలు సమస్య ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికద్వారా పరిష్కారం కావడంవల్ల చలువుడు సంతోషం వ్యక్తపరుస్తున్నాడు.

పాత హైదరాబాదు మురికివాడలలో నీటికొరత

ఉపముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

హైదరాబాదు, మే 16— రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఈ ఉదయం పాత హైదరాబాదు నగరంలోని ఇడీ బజార్‌కు చెందిన ఇమ్‌బాయి మురికి వాడకు వెళ్ళగా స్థానికులు తమకు నీరు సరఫరా చేయాలని కోరారు.

ఈ ప్రాంతంలోనివారు మంచినీటికొరత వల్ల పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నారు.

వందలాది మహిళలు బాలికలు;పురుషులు బాళీ బిందెలు పాత్రలతో ఉపముఖ్య మంత్రి వద్దకు వచ్చి తమ బాధలను చెప్పుకున్నారు. వారు తమ ఇబ్బందులను వివరిస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుకు ఒక మెమొరాండం సమర్పించారు. తమ ప్రాంతంలో ఒకే ఒక నీళ్ళకుళాయి వున్నట్టు ఉపముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

మినికాయ్ దీవిలో సిండికేట్ బ్యాంకు శాఖ

మణిపాల్ (మైసూర్), మే 16— కొచ్చికి 330 కిలోమీటర్ల దూరాన పశ్చిమ కోస్తా చివరగా వున్న లక్షదీవి, మినికాయ్ అమినీదీవి, బరెంథ్‌లో ఏర్పాటైన సిండికేట్ బ్యాంకి శాఖకు క్రిందటి నెల 21 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది.

మినికాయ్ దీవిలో ఏర్పాటైన సిండికేట్ బ్యాంకి శాఖను పార్లమెంట్ సభ్యుడు శ్రీ పి. ఎం. పటాంటీ ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమానికి లక్షదీవి, మినికాయ్, లక్షదీవి బలెంథ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ కె. దామోదరమీనన్ అధ్యక్షత వహించారు.

సిండికేట్ బ్యాంకి శాఖ ప్రారంభోత్సవానికి హాజరైన ప్రముఖులలో శ్రీయుతులు ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, సి. కరుణాకరన్, సి. రామస్వామి, డి. ఎస్. దేశ్‌ముఖ్, హెచ్. ఆర్. లక్ష్మీదాసాయిడ్, టి. వి. బాలసుబ్రహ్మణ్యం ప్రభృతులు కలరు. కెప్టెన్ లాడ్, మినికాయ్‌లో సిండికేట్ బ్యాంకి శాఖనేని ఏర్పాటు బ్యాంకి శాఖను ప్రారంభించిన బాధ్యతాధికారులకు ప్రశంసలు.

లోటుపాట్ల బ్యాంకు ఎస్. కె. తింగలయ సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ యు. మొహియుద్దీన్ వందనసమర్పణ చేశారు.

గత సంవత్సరం అయిదవ తేదీన కవరత్తిలో సిండికేటు బ్యాంకి శాఖను ఏర్పాటు చేశారు.

చిత్తుకాగితాలతో ఆస్బెస్టాస్ షీట్స్ తయారుచేసే ఫ్యాక్టరీ

పశ్చిమగోదావరి జిల్లా తాడిమళ్ళ గ్రామంలో స్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 16— రోడ్డు మీద చెత్త కుండీలలో పారవేసే చిత్తుకాగితాలతో ఆస్బెస్టాస్ రూఫింగ్‌షీట్స్, తయారు చేయగల ఒక ఫ్యాక్టరీని, పశ్చిమ గోదావరిజిల్లా తాడిమళ్ళ గ్రామంలో నెలకొల్పుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి మండలికి కూడా వాటాలుండి ప్రయివేట్ రంగంలో పనిచేసే ఈ ఫ్యాక్టరీ ఈ నెలాఖరునుంచి ఉత్పత్తిప్రారంభిస్తుంది.

ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణ, విశాఖపట్టణం జిల్లాలలో ప్రతిరోజు రోడ్లమీద చెత్తకుండీల నుంచి చిత్తుకాగితాలు ఏరుకొని తెచ్చే నిమిత్తం ఏడువేల మంది కూలీలు అవసర మవుతారు. ఈ పనిని మధ్యవర్తులు చేపడిన ఒక బృందంవారు దీర్ఘకాలిక కాంట్రాక్టుపై నిర్వహిస్తారు.

ఈ ఫ్యాక్టరీ మొత్తం పెట్టుబడి 15 లక్షలని లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ చెయిర్మన్ శ్రీ సి. మాధవరెడ్డి పత్రికల వారితో చెప్పారు. ఇందులో సంస్థ 2.50 లక్షలు పెట్టుబడి పెడుతుంది. ఆరు లక్షలు ప్రమోటర్స్ ఇస్తారు.

ఈ కర్మాగారం ఉపయోగించే షీట్స్ దీని వల్ల ఇదివరకటికంటె ఇప్పుడు చాలా చౌకగా లభిస్తాయి. చిత్తుకాగితాలను ముందు వల్లగా మార్చి దానికి తాడులో, ఆస్బెస్టాస్ ముంచి పెయింటు చేశారు. మొత్తం కార్యక్రమం మాక్సికన్ పద్ధతిలో జరుగుతుంది.

ఈ ఫ్యాక్టరీ రోజుకు అయిదు లక్షల టన్నుల షీట్స్ తయారుచేస్తుంది.

ఈ నెల 27వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తున్నది.

శ్రీనగర్ సమీపంలో గడియారాల ఫ్యాక్టరీ

రేపే ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ చే శంకుస్థాపన

బెంగుళూరు, మే 15— హిందూస్తాన్ యంత్రపరికరాల సంస్థ గడియారాల ఫ్యాక్టరీకి శ్రీనగర్‌కు సమీపంలోని జెవకోట్ వద్ద మే 17 వ తేదీన జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ శంకుస్థాపన చేస్తారు.

5 కోట్ల రూపాయల వ్యయంఅయ్యే ఈ ఫ్యాక్టరీలో 1972-73 సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభమౌతుంది. సంవత్సరానికి మూడు లక్షల గడియారాలు ఉత్పత్తి చేయవచ్చు.

హిందూస్తాన్ యంత్ర పరికరాల సంస్థ ఏర్పాటుచేసే గడియారాల ఫ్యాక్టరీలో ఇది మూడవది. రెండవది బెంగుళూరులో ఏర్పాటు చేస్తారు. ఈ ఫ్యాక్టరీలో ఆటోమేటిక్ గడియారాలు ఉత్పత్తి చేస్తారు.

అసమానతలు తొలగించకపోతే....

విప్లవం వస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరిక

మద్రాసు, మే 15— ధ్యాన్యంతులకు, పేదవారికి మధ్యవున్న అసమానత దేశంలో విప్లవానికి దారితీస్తుందని కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు హెచ్చరించారు.

అధికార కాంగ్రెసుకు చెందిన విద్యార్థులు నుద్దేశించి ప్రసంగిస్తూ, దేశంలో కొన్ని ప్రాంతాలలో బయలుదేరిన నక్సలైట్ ఉద్యమాలు రాబోయే తుపానుకు సూచన మాత్రమేనని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

పేదరికాన్ని, నిరుద్యోగాన్ని రూపుమాపడం ద్వారానే సమాజంలో అసమానతలను తొలగించగలమని అయన చెప్పారు.

వ్యక్తుల మధ్య సమానత్వం సాధించడం సాధ్యంకాకపోయినప్పటికి, అసమానతలను కంట్రోలు, ప్రయత్నం చేయవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

'31 వ తేదీలోగా పేర్లను నమోదు చేసుకొనాలి'

తూర్పు బెంగాల్ కాందిశీకులకు అస్సాం ప్రభుత్వం ఆదేశం

షిల్లాంగ్, మే 15— తూర్పు బెంగాల్ నుంచి వచ్చిన కాందిశీకులందరూ అధికారుల వద్ద తమ పేర్లు నమోదు చేయించుకొని, తాత్కాలిక నివాసానికి అనుమతి పత్రాలు పొందవలసిందిగా అస్సాం ప్రభుత్వం నేడు ఆదేశించింది. ఇందుకు మే 31 వ తేదీవరకు వ్యవధి నిచ్చింది.

ప్రభుత్వం నేడొక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"తూర్పు బెంగాల్‌లో ప్రస్తుత రాజకీయ సంక్షోభంవల్ల అసంఖ్యాకంగా ప్రజలు ఆదేశం విడిచి దానికి అనుకొనివున్న భారత సరిహద్దు ప్రాంతాలకు తరలివస్తున్నారు. వారివద్ద విదేశం సందర్శించడానికి అవసరమైన ప్రయాణం అనుమతి పత్రాలు లేవు.

"దేశంలో వుండడానికి తాత్కాలిక అనుమతిపత్రాలు తీసుకొనవలసిందిగా భారత ప్రభుత్వం 1946 విదేశీయుల చట్టంక్రింద ఒక ఉత్తర్వు జారీచేసింది."

"ఈ పత్రికా ప్రకటన వెలువడడానికి ముందు ఇండియాలో ప్రవేశించినవారందరూ 1971 మే 31వ తేదీలోగా తమపేర్లు నమోదు చేసుకొని తాత్కాలిక నివాస అనుమతి పత్రాలు పొందాలి.

బంగ్లాదేశ్ పట్ల షేక్ అబ్దుల్లా వైఖరి

వ్యాఖ్యానించడానికి జయప్రకాశ్ నిరాకరణ

న్యూఢిల్లీ, మే 15— బంగ్లాదేశ్ సమస్య వల్ల షేక్ అబ్దుల్లా వైఖరిని తన అభిప్రాయాన్ని తెలియజేయడానికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తిరస్కరించారు.

భారత్ అబ్దుల్ గఫార్‌ఖాన్ ఇండియా సందర్శించినప్పుడు ఏర్పడిన ఇస్సానీ బిరాదారిలో జయప్రకాశ్ నారాయణ్, షేక్ అబ్దుల్లాలు సభ్యులు.

బంగ్లాదేశ్‌పట్ల అబ్దుల్లా వైఖరి ఏమిటి? అని ప్రశ్నించగా "అది బాధాకరం. నాకు ఏమీ చెప్పడం ఇష్టంలేదు" అని మాత్రమే శ్రీ జయప్రకాశ్ అన్నారు.

బంగ్లాదేశ్ సమస్యవల్ల అబ్దుల్లా మౌనంగా వుండడంవల్ల కొంతకాలం క్రితం ఆచార్య వినోబాభావే విదారం వెలిబుచ్చారు.

హైద్రాబాద్‌లో పెనుగాలి బీభత్సం: నల్లూరి మరణం

పల్లపు ప్రాంతాలు జలమయం : పెక్కు చోట్ల విద్యుత్ ప్రసారానికి అంతరాయం

హైదరాబాద్, మే 15—

కుంభవృష్టితోబాటు గంటకు 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు నేడు నగరంలో వీచడంతో నల్లూరు మరణించినట్టు తెలుస్తున్నది.

పెనుగాలులకు ముందు సుమారు 20 నిమిషాలపాటు వడగళ్ళవాన పడింది

పోలీసుల సమాచారం ప్రకారం దేగంపేట ప్రాంతంలో ఇల్లు కూలి ఇద్దరు, పూల్‌బాగ్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ స్తంభం మీద పడి ఒకరు, బషీర్‌బాగ్‌లో విద్యుత్ అఘాతానికి మరొక వ్యక్తి మరణించినట్టు తెలుస్తున్నది.

దేగంపేట ప్రాంతంలో ఇరువురు మరణించడమే కాకుండా బలమైన గాలులవల్ల ఒక ఆర్. సి. సి. భవనం కూలిపోవడంతో అయిదుగురు గాయపడ్డారు.

జంటనగరాలలో వందలాది చెట్లు కూలిపోయినాయి. ఎలక్ట్రిక్ స్తంభాలు, టెలిఫోను స్తంభాలు పడిపోయినాయి. కొన్ని టెలిఫోనులు గంటలకొలది పనిచేయకుండా పోయినాయి.

ఒక భవనంపై చెట్టు పడగా ఇంటిలో చిక్కుకొనిపోయిన ఎనిమిది మందిని అగ్నిమాపకదళం రక్షించింది.

వర్షం సమయంలో విద్యుత్ ప్రసార దోషం పలితంగా రెండు అగ్నిప్రమాదాలు జరిగాయి. సమయానికి అగ్నిమాపకదళం అదుకొన్నది.

మధ్యాహ్నం ఎండవిపరీతంగావున్న ఉష్ణోగ్రత వర్షంతో పడిపోయింది.

ఆటకు అంతరాయం

ఘోషామహల్ స్టేడియంలో జరుగవలసిన విజాం గోల్డ్ కప్ ఫుట్‌బాల్ మొదటి రౌండ్ పోటీలు ఆగిపోయినాయి.

నేడు దక్షిణ మధ్యరైల్వే, ఆర్. టి. సి. క్లబ్ జట్టు ఆడవలసివుంది.

శ్రీ జి. వి. హల్లికెరి మృతికి ఉపరాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, మే 15— మైసూరు శాసన మండలి అధ్యక్షులు శ్రీ జి. వి. హల్లికెరి మృతికి ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.

శ్రీ పాఠక్ మైసూరు గవర్నర్‌కు ఒక సందేశం పంపుతూ శ్రీ హల్లికెరి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేయవలసిందిగా కోరారు.

బంగ్లాదేశ్ ప్రజల అంతిమ విజయం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆశాభావం

స్వాతంత్ర్యం సంపాదించుకొని, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేసుకొనగలరని కూడా తాను ఆశిస్తున్నట్టు వివరణ

అగర్తలా, మే 15—

బంగ్లాదేశ్ ప్రజల పోరాటం విఫలం కాబోదని, వారు విజయం సాధించి, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేసుకొనగలరని తాను ఆశిస్తున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు చెప్పారు.

బంగ్లాదేశ్ కాందిశీకుల దయనీయ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించినదని, వీరికి తమ తమ దేశాలలో మతతత్వ దోరణుల వల్ల జాగ్రత్తగా వుండగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

"పరిహద్దులు దాటి ఇండియాలోకి వచ్చిన మనసోదరులకు చేతనైనంత ఎక్కువ సహాయం చేయాలి అయితే మనకు వనరులు పరిమితంగా వున్నాయి" అని ఆమె అన్నారు.

అస్సాంలోని సిల్చాదు పట్టణంలోగల ఒక కాందిశీక శిబిరంలో మాట్లాడుతూ బంగ్లాదేశ్ ప్రజల బాధలు, విచారాలలో మొత్తం దేశం పాలుపంచుకుంటున్నదని, కాందిశీకుల్ని బాధలను ఉపశమింపజేయడానికి చేతనైన సర్వసహాయాలు చేయగలదని అన్నారు.

నిర్వాసితులు తమ కష్టనష్టాలను వివరించినప్పుడు శ్రీమతి ఇందిర చలించిపోయారు.

కచార్ జిల్లా ఉదేర్‌బండ్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో సుమారు 25 వేల మంది కాందిశీకులు వున్నారు.

పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో ఇండియా జోక్యం చేసుకోనదలచలేదని, అయితే, బంగ్లాదేశ్‌లో పరిణామాల దృష్ట్యా ఘుభ్యంగా లక్షలాది ప్రజలు ఇండియాకు వలస వస్తున్నప్పుడు ఏమీ పట్టనట్టు ఉరుకొనజాలదని కూడా ప్రధాని పేర్కొన్నారు.

ఇండియాలో మత కల్లోలాలు సృష్టించడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నందుకు ఆమె విచారాన్ని వ్యక్తంచేశారు.

ఒక కంట కనిపెట్టి చూస్తూవుండాలని శ్రీమతి ఇందిర ప్రజలకు హెచ్చరించారు.

"సింహగర్జన: సత్త నడక"

బంగ్లాదేశ్‌పై ప్రభుత్వ వైఖరిపట్ల ఎమ్మెస్సీలో విమర్శ

ముస్సీనగర్, మే 15— బంగ్లాదేశ్‌పట్ల భారత ప్రభుత్వ వైఖరిని వలువుడు సభ్యులు సింహగర్జనతోను, పిల్లి గుండెలతోను, సత్త నడకతోను పోల్చారు.

ఎ. ఐ. సి. సి. సభలో ఈ ప్రస్తావన వచ్చినప్పుడు అలా వ్యాఖ్యానించారు.

బంగ్లాదేశ్‌పై అధికార తీర్మానాన్ని సమర్థించితే శ్రీ కె. ఎస్. శర్మ ఇలా అడిగారు "ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు ఇలా వ్యవహరించాలి ?"

కేరళ సోషలిస్టు పార్టీల సంలీనం సమస్య

25 వ తేదీన కోజికోడ్‌లో; నాయకుల సమావేశం

కొజికోడ్, మే 15—రాష్ట్రంలోని సోషలిస్టు పార్టీల సంలీనంపై ఆయా పార్టీల ప్రతినిధుల సమావేశం 25 వ తేదీన కోజికోడ్‌లో జరుగుతుందని ఇండియన్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కె. కున్హిరామ్ కురూప్ చెప్పారు.

ఎస్. ఎస్. పి, బి. ఎస్. పి., కె. టి. పి. కె. ఎస్. పి., పి. ఎస్. పి.ల ప్రతినిధులు 25 వ తేదీన సమావేశమై సోషలిస్టు పార్టీల సంలీనం సమస్యపై తుది నిర్ణయం గైకొనగలరని చెప్పారు.

ఆదేరోజు సాయంత్రం జరిగే బహిరంగ సభలో ఆ పార్టీల నాయకులందరూ ప్రసంగించగలరని అయన అన్నారు.

ఢాకా, కలకత్తాలలోని దౌత్య సిబ్బంది తరలింపు సమస్య

ప్రతిష్టంభన తొలగని స్థితి

న్యూఢిల్లీ

"అందరికి సమానంగా సాంఘిక భద్రత"

ఢిల్లీ సభలో రాష్ట్రపతి శ్రీ గిరి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 15— దేశంలో ప్రతిఒక్కరికి సాంఘిక భద్రత ఏర్పడవలసిన ఆవశ్యకత కలదని రాష్ట్రపతి శ్రీ గిరి పక్కాణించారు.

వైద్యం, ఔషధ శాస్త్రాలలో విశిష్టమైన సేవలచేసిన ఇచటుని భారతీయ శాస్త్రజ్ఞులకు శ్రీ అవ్యక్తోమి పురోధనా సంస్థ మహామతులను ఇస్తూ, "హ్యూ ఆరోగ్య" పథకం పట్ల తనకు సంతోషం కలుగుతున్నదని అన్నారు.

వైద్య పరిపాలనల గురించి మాట్లాడుతూ "దేశానికి, ప్రజలకు సరిపడే సమగ్ర వైద్య విధానాన్ని రూపొందించుకొనాలి" అని శ్రీ గిరి ఉద్ఘాటించారు.

దేశంలో అభివృద్ధి పొందిన ఇంగ్లీషు వైద్యులు చాలా తక్కువమంది వున్నారని, డాక్టర్లు రోగుల విస్తృతిని సహేతుకమైన స్థాయిలో సాధించడానికి కొంతవైపు పనుచుండని అన్నారు.

"దేశీయ వైద్య విధానాలకు, హోమియోపతి పద్ధతి సద్వినియోగం చేసుకొనాలని భావిస్తున్నాను.

"ఎవరికి వైద్యసదుపాయం అందకుండా పోరాదన్నదే మన లక్ష్యం" అని రాష్ట్రపతి అన్నారు.

దేశంలో వైద్య పరిశోధన భవిష్యత్తు ప్రభుత్వం, మండల కంపెనీలు, వైద్య కళాశాలలు, పరిశోధనా సంస్థల సమష్టి కృషిపై ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

ఢిల్లీలో కొత్తకాంగ్రెసు ఓటమికి కారణాలు

పరిశీలనకు అధిష్ఠానవర్గంచే కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 15— ఇటీవల జరిగిన ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీ ఓడిపోవడానికిగల పరిస్థితులపై దాటిపేసినదర్యాప్తు చేయడానికి శ్రీ దర్బారాసింగ్‌ను అధికార కాంగ్రెసు అధిష్ఠానవర్గం నియమించింది. శ్రీ సింగ్ వర్కింగ్ కమిటీ సభ్యుడు.

ఇకనుంచి గైర్హాజరు తగు నివారణ చర్యలను, ఎన్నికలలో పార్టీ ఓటమికి కారకులైన వారిపై గైకొనదగు చర్యలను ఆయన సూచిస్తారు.

"సోషలిస్టు కార్యాచరణ కార్యక్రమాన్ని చేపట్టాలి"

పాత కాంగ్రెసు ఎ.ఐ.సి.సి.లో యు. పి. సభ్యుని సూచన

ముజఫర్‌నగర్, మే 15— అఖిలభారత కాంగ్రెసు కమిటీ నేడు రాజకీయ ఆర్థిక తీర్మానాన్ని ఆనంపూర్తిగా చర్చించింది. ఈ చర్చ పాత కాంగ్రెసు సభ్యుడు శ్రీ గౌరీశంకర్‌రాయ్ పాల్గొంటూ సోషలిస్టు కార్యాచరణ కార్యక్రమాన్ని వర్కింగ్ కమిటీ చేపట్టాలని, భవిష్యత్తులో పార్టీలో అభివృద్ధి నిరోధక మతతత్వ పార్టీతో ఎట్టి పొత్తు పెట్టుకొనరాదనే స్పష్టం చేయాలని కోరారు.

వర్కింగ్ కమిటీ రూపొందించిన ఈ తీర్మానం మారిన పరిస్థితులను అనుగుణంగా లేదని ప్రజల కోర్కెలను నెరవేర్చడానికి ఉద్దేశించినట్టుగా లేదని ఆయన చెప్పారు.

ఎన్నికల సందర్భంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే కాసేపోల్లంపున ఉద్యమం ప్రారంభించడానికి కూడా వెనుదీయరాదని ఆయన కోరారు.

పార్టీ నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని మహారాష్ట్రీ సభ్యుడు శ్రీ సోహనసింగ్ పాటిల్ కోరారు.

యువకుడు అంటే ఎవరు?

ముజఫర్‌నగర్, మే 15 — రాజకీయాలకు సంబంధించినంతవరకు ముఖ్యంగా ఎ. ఐ. సి. సి. సభలలో "యువ" అన్న మాటకు వివక్షతను ఏమైనా సంబంధం వున్నదా?

ప్రతిపక్ష కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ అభిప్రాయంతో "యువ రక్తం" అన్న మాటకు అర్థం ఏమిటని అడుగగా "యువఅంటే ఏవయస్సు అయినా కావచ్చునా"ని అన్నారు.

పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేసేవారిలో వున్న శ్రీ సాదిక్ అలీ ఇలా అన్నారు:

"ఏం? నేను యువకుడులా కల్పించడం లేదా? ఏ పద్ధతి ప్రకారం చూచినా నేను యువకుడనే."

బొంబాయి ఎ.ఐ.సి.సి.కి శ్రీమతి కృపలాని హాజరు కాజాలరా?

ముజఫర్‌నగర్, మే 15— బంగ్లాదేశ్ కాందిశీకులకు సహాయ కార్యక్రమాలను నిర్వహించ పని వత్తిడి వివరిస్తూ వున్నందువల్ల పాత కాంగ్రెసు వర్కింగ్ కమిటి సమావేశాలకు హాజరు కాజాలరని వారి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా నేడు ఏటిటి విలేకరికి తెలియజేశారు.

వర్కింగ్ కమిటి సమావేశాలకు ఇచ్చు పుడు ప్రముఖులు హాజరు కాకపోవడంతో ప్రతినిధులు ఎలుగెత్తి వ్యాఖ్యలు చేశారు.

కమ్యూనిస్టులవల్ల ముప్పు: బొంబాయి ఎ. ఐ. సి. సి. ప్రతినిధి వివరణ

ముజఫర్‌నగర్, మే 15— బంగ్లాదేశ్ నుంచి కొందరికుడు ప్రవాహం వస్తున్నందు వల్లతూర్పు, పశ్చిమబెంగాల్ సరిహద్దులలోగల ప్రాంతాలు కమ్యూనిస్టుల్లో ముఖ్యంగా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ లపల్ల. ప్రమాదానికి ఆటుపట్టుకాగలదని పశ్చిమ బెంగాల్ ప్రతినిధి శ్రీ అశోక్‌దత్ నేడిక్కడ ఎ. ఐ. సి. సి.లో అన్నారు.

డాక్టర్ హరిశ్చంద్ర

హైదరాబాద్, మే 16— నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ హరిశ్చంద్ర డాక్టరు బి. దయాసందరావుస్థానే ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారని తెలియవచ్చింది. వచ్చింది. డాక్టర్ దయాసందరావు వచ్చే నెలలో బదిలీపరమణ చేస్తారని తెలుస్తున్నది.

నిలోఫర్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంటు డాక్టర్ వై. రామచంద్రారెడ్డి డాక్టర్ హరిశ్చంద్ర స్థానే ఆసుపత్రి సూపరింటెండెంటుగా వ్యవహరిస్తారు.

కొత్తగూడెం, మే 16 — విస్తృత పేకుప జాబితా ఇక్కడ సింగరేణి కాలరీస్ వద్ద బోర్డు బ్యాగన్ క్రింద సుమారు 35 సంవత్సరాల శ్రీ పురూరవశాస్త్రి పడిన పరితంగా చేతులు కాళ్ళు తెగిపోయి మృతిచెందినది, పోలీసులు ఈ సంఘటన పై దర్యాప్తు జరిపి, ఆమె భౌతికకాయాన్ని పరీక్షకు పంపి ఎక్కడికి పంపారు.

ఘోర ప్రమాదం తప్పించుకొన్న బోయింగ్

35 వేల అడుగుల ఎత్తులో పిడుగుపాటు తప్పినదట

న్యూఢిల్లీ, మే 15— బెంగుళూరు-హైదరాబాద్-ఢిల్లీలకు వెళ్ళే 404 వ నంబరు 737 బోయింగ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం నేడు కొద్దిలో ఘోర ప్రమాదాన్ని తప్పించుకొన్నది.

విమానంలో పైలెట్ క్యాబిన్ కుడిప్రక్క కిటికీ పిడుగువల్ల పీటలు వారింది. అయితే విమానం పెంట్రుకవాసిలో ప్రమాదం నుంచి తప్పించుకొన్నది.

ఆ విమానంలో 92 మంది ప్రయాణీకులు వున్నారు.

ఈ విమానం ఢిల్లీకి 136 కిలోమీటర్ల దూరంలో భూమికి 35 వేల అడుగుల ఎత్తులో వుండగా దుర్ఘటన జరిగింది.

విమానం ఆకస్మికంగా 12వేల అడుగుల మట్టానికి దిగిపోవడంతో ప్రయాణీకుల విభాగంలో వాయుపీడనం తగ్గిపోయింది.

అయితే 15 నిమిషాల అనంతరం పాలం విమానాశ్రయంలో సురక్షితంగా దిగింది.

సికిందరాబాదులో మనాడు అంతస్తులతో 13 భవనాలు

అధికారి ప్రకటన

హైదరాబాద్, మే 16— ఈ సంవత్సరం జూలైలో అమలుకు తీసుకున్న మురికివాడల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్‌లోని అంటువ్యాధుల ఆసుపత్రి ఆవరణలో మూడు అంతస్తులతో 13 భవనాలు నిర్మించిన విస్తరించడానికి నగర కార్పొరేషన్, సికిందరాబాద్ డివిజన్ సంకల్పించినట్లు సికిందరాబాద్ డివిజన్ ఇన్‌చార్జి, అడిషనల్ కమిషనర్ శ్రీ బి. జయరాము ఈ నెల 13 న ఇక్కడ విలేకరులకు తెలియచేశారు.

ఈ భవనాల నిర్మాణంవల్ల 231 కుటుంబాలకు ప్రయోజనం జరుగుతుందని ఆయన చెప్పారు. నాలుగు ఎకరాల స్థలంలో వీటిని నిర్మించడం జరుగుతుందని అన్నారు.

ఈ భవనాలను తక్కువ అద్దెకు కలిగిన కుటుంబాలవారికి నామమాత్రపు రేటులకు అద్దెకు యివ్వడం జరుగుతుందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (అటవీశాఖ)

సామిల్లు డివిజన్ రాజమండ్రి

సా మిల్లు డివిజను కలప పేలం నోటీసు

విందధనల నమునరించి రాజమండ్రి (రూరల్) ధవళేశ్వరం కలప డిపోలో నిల్వ యుంచబడిన సుమారు 900 ఘ॥ మీ॥ మూడుతాళి కలప లాట్లవారిగాను ఉదయం 8.30 గంటలకు యీ దిగువ పుదహరించబడిన తేదీలలో అవసరమైనచో మరుసటి రోజులలో జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి వారిచే గాని వారి యనుమతి పొందిన మరొకరచేగాని పేలం వేయబడును.

2) పేలంలో పాల్గొనదలచినవారు పాటకు పూర్వం రూ. 500/- ధరావతు కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారు అయినచో మరియొక లాటు వాడదలచిన లాటుకు రూ. 300/- ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారు ఆ పేలంలో పాట ముగింపు అయిన వెంటనే ధరావతు గాక పాట మొత్తంలో 1/10వ వంతు సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతుకు సంబంధించో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వాపసు చేయబడును. మొత్తము పాట సొమ్ముపై వెల్పుతూన్న వెంటనే కట్టవలెను. ఇతర వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు రాజమండ్రి, సామిల్లు డివిజన్ లేక రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలప డిపోలో రాజమండ్రిలోగాని తెలుసుకొనవచ్చును.

గవర్నమెంటు టింబరీ డిపో రాజమండ్రి } 13-5-71

సం॥ రె, సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
సా మిల్లు డివిజన్, రాజమండ్రి.

"రాష్ట్ర సుస్థిరతను ఎవరు భగ్నం చేయలేరు"

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశాభావం

వరంగల్లు, మే 15 — ఆంధ్రప్రదేశ్ సుస్థిరంగా వుండగలదని, ఏ కారణం వల్లనైనాగాని ఎవరూ స్థిరతను దెబ్బగొట్టలేరని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న రాత్రి మహబూబాబాద్‌లో ఉద్ఘాటించారు.

ఆయన నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలంగాణాకుగల సమస్యల ప్రాంతం వెనుకబడిన పరిస్థితులను నిర్మూలించడమేనని ఆయన అన్నారు.

తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా చేయడం సమస్యకు పరిష్కారం కాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

తెలంగాణా, రాయలసీమవంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర రాష్ట్రం అవసరాలకు కల్పిస్తుందని కూడా అన్నారు.

వెనుకబడిన పరితవర్గాల సమస్యలు తెలంగాణాలోను కూడా సమానంగానే వున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తృతీయ వేతన సంఘం దర్యాప్తు

పరిశీలనకు ఉద్యోగులనుంచి 7 వేల ఫిర్యాదులు

న్యూఢిల్లీ, మే 15— వేతన వ్యవహారాలను పరిశీలించడానికి ఏర్పడిన తృతీయ వేతన సంఘానికి ఉద్యోగుల సంఘాల నుంచి 7 వేల దరఖాస్తులు అందినాయి.

వివేచికను సమర్పించడానికి కమిషన్ సంఘాలలోను ఉద్యోగులతోను చర్చలను ప్రారంభించింది.

కడచిన పార్లమెంటులో కమిషన్ తాత్కాలిక నివేదికను సమర్పించింది.

తాత్కాలిక నివేదికను ప్రభుత్వ పెట్టినందువల్ల ప్రభుత్వానికి అదనంగా 156 కోట్ల రూపాయలు వ్యయమవుతుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 28 లక్షలమంది ఉద్యోగులకు లాభం కలిగింది.

ఏలూరులో రాష్ట్ర ఆది శైవ సంఘం సమావేశం

ఏలూరు, మే 15 — ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ సంఘం సాధారణ సమావేశం ఇటీవల ప్రవేశపెట్టబడిన "శ్రీ రుద్రసాకవిమ్యోశ్వర శర్మ అద్భుతకృతి ఇక్కడ జరిగినది.

సంఘానికి అనుబంధ సంస్థ అయిన శ్రీ శంకర విద్యాపీఠానికి సభ్యుల నియామకం జరిగినది. అర్చకులకు ఉపయోగపడే ఆగమశాస్త్ర గ్రంథాలను ప్రకటించవలెనని వీరు తీర్మానించారు.

పార్టీ అధ్యక్షుని ఎన్నిక

కార్యవర్గం నిర్ణయంపట్ల ఆర్గురు సభ్యుల విమర్శ

ముజఫర్‌నగర్, మే 15— ఏకాభిప్రాయాన్ని నాశనం చేయడం ద్వారా తన వారసుని నిర్ణయించే అధికారం పాత అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు ఇస్తూ కార్యవర్గం గత రాత్రి చేసిన నిర్ణయానికి నేటి ఉదయం ప్రారంభమైన ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆరుగురు ప్రతినిధులు అభ్యంతరం తెలియజేశారు.

గుజరాత్‌కు చెందిన శ్రీ రసిక్‌లాల్ దవే, హరియానాకు చెందిన శ్రీ ఆర్.పి. కపూర్, ఈ విధానాన్ని అధికారం కార్యవర్గానికి ఎక్కడిదని ప్రశ్నించారు. మరికొందరుకూడా ఆ వాదనను బలపర్చారు. ఇందువల్ల పార్టీ అధ్యక్షుని ఎన్నికనే హక్కు సభ్యులకు లేకుండా చేయడమేనని వారు వాపోయారు.

"సోషలిస్టు కార్యాచరణ కార్యక్రమాన్ని చేపట్టాలి"

పాత కాంగ్రెసు ఎ.ఐ.సి.సి.లో యు. పి. సభ్యుని సూచన

ముజఫర్‌నగర్, మే 15— అఖిలభారత కాంగ్రెసు కమిటీ నేడు రాజకీయ ఆర్థిక తీర్మానాన్ని ఆనంపూర్తిగా చర్చించింది. ఈ చర్చ పాత కాంగ్రెసు సభ్యుడు శ్రీ గౌరీశంకర్‌రాయ్ పాల్గొంటూ సోషలిస్టు కార్యాచరణ కార్యక్రమాన్ని వర్కింగ్ కమిటీ చేపట్టాలని, భవిష్యత్తులో పార్టీలో అభివృద్ధి నిరోధక మతతత్వ పార్టీతో ఎట్టి పొత్తు పెట్టుకొనరాదనే స్పష్టం చేయాలని కోరారు.

వర్కింగ్ కమిటీ రూపొందించిన ఈ తీర్మానం మారిన పరిస్థితులను అనుగుణంగా లేదని ప్రజల కోర్కెలను నెరవేర్చడానికి ఉద్దేశించినట్టుగా లేదని ఆయన చెప్పారు.

ఎన్నికల సందర్భంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే కాసేపోల్లంపున ఉద్యమం ప్రారంభించడానికి కూడా వెనుదీయరాదని ఆయన కోరారు.

పార్టీ నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని మహారాష్ట్రీ సభ్యుడు శ్రీ సోహనసింగ్ పాటిల్ కోరారు.

యువకుడు అంటే ఎవరు?

ముజఫర్‌నగర్, మే 15 — రాజకీయాలకు సంబంధించినంతవరకు ముఖ్యంగా ఎ. ఐ. సి. సి. సభలలో "యువ" అన్న మాటకు వివక్షతను ఏమైనా సంబంధం వున్నదా?

ప్రతిపక్ష కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ అభిప్రాయంతో "యువ రక్తం" అన్న మాటకు అర్థం ఏమిటని అడుగగా "యువఅంటే ఏవయస్సు అయినా కావచ్చునా"ని అన్నారు.

పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేసేవారిలో వున్న శ్రీ సాదిక్ అలీ ఇలా అన్నారు:

"ఏం? నేను యువకుడులా కల్పించడం లేదా? ఏ పద్ధతి ప్రకారం చూచినా నేను యువకుడనే."

బొంబాయి ఎ.ఐ.సి.సి.కి శ్రీమతి కృపలాని హాజరు కాజాలరా?

ముజఫర్‌నగర్, మే 15— బంగ్లాదేశ్ కాందిశీకులకు సహాయ కార్యక్రమాలను నిర్వహించ పని వత్తిడి వివరిస్తూ వున్నందువల్ల పాత కాంగ్రెసు వర్కింగ్ కమిటి సమావేశాలకు హాజరు కాజాలరని వారి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా నేడు ఏటిటి విలేకరికి తెలియజేశారు.

వర్కింగ్ కమిటి సమావేశాలకు ఇచ్చు పుడు ప్రముఖులు హాజరు కాకపోవడంతో ప్రతినిధులు ఎలుగెత్తి వ్యాఖ్యలు చేశారు.

రైతులకు ఋణ సహాయం నిమిత్తం ప్రత్యేక వ్యవస్థ

కేంద్రపణాళికామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

మద్రాసు, మే 15— గ్రామీణవ్యవసాయరంగాలలో అప్పులు ఇవ్వడానికిగాను వ్యాపార ద్యాయలవంటి వాటినిగాని, ఇతరమైన సంస్థలనుగాని నెలకొల్పాలని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ పేర్కొన్నారు.

వ్యవసాయ కమిషన్ నియమించిన నివుజుల సంఘం ఈ సలహాలుగా నివేదికను సమర్పించగలదని ఆయన చెప్పారు.

పరపతి సదుపాయాల సమస్యపై జీవిత బీమా సంస్థ చైర్మన్ శ్రీ టి. ఎ. వారు కమిషన్‌కు నాయకత్వం వహించారు.

పాయ్ కమిటీ సిఫారసులు గ్రామీణ వ్యవసాయ రంగాలలో ఉత్పత్తి పెంపుదలకు సహకరించగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జాతీయం చేసిన బ్యాంకుల ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అలా అన్నారు.

ఆధునిక వ్యవసాయానికి దీర్ఘకాలిక, స్వల్పకాలిక ఋణాలు అవసరమవుతుంది, ఈఋణాలు లభించేటట్లు మార్కెటింగ్, సప్లయి సదుపాయాలు కలుగజేయాలని అన్నారు.

ఋణాల విషయంలో కొత్త విధానాలను, నిబంధనలను రూపొందించాలని కూడా కేంద్ర ప్రణాళికా మంత్రి సూచించారు.

సమాజంలో విడుపేద వర్గాలకు కూడా అప్పులు ఇవ్వడానికి నూతన విధానాలను రూపొందించాలని, ఇప్పటి వరకు అప్పులు వున్న వారికే బ్యాంకులు ఋణాలు ఇస్తున్నాయని, విడుపేద వర్గాలకు ఇచ్చినట్లయితే తిరిగి రావన్న భీతితో విస్మరించుతున్నాయని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

విడుపేద వర్గాల పరిస్థితులు పడ్డీలతో అప్పులు తెచ్చుకొని చెల్లిస్తున్నారని" వారికి స్వల్ప వడ్డీలతో ఇచ్చినట్లయితే తిరిగి చెల్లించడం సులభమని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

విడుపేదవర్గాల పరిస్థితులు బాగా తెలుసుకొనడం అవసరం అని కేంద్ర మంత్రి సలహా ఇచ్చారు.

దారుణమైన వడ్డీలతో వ్యాపారంచేసే వారు ఇంకా వ్యాపారం చేయగలగడానికి కారణం అవసరంగలవారు, ద్యాలకుల నుంచి అప్పులు పట్టినివారు తప్పనిసరిగా వారి దగ్గరకు వెళ్ళవలసివస్తున్నదని ఆయన వివరించారు.

అవసరంగలవారి ప్రయోజనాలకు అనుగుణంగా జాతీయం చేసిన బ్యాంకులు పనిచేయడం లేదనడానికి ఇవి విజయనమూనా, కనుక ఇటువంటి విడుపేద వర్గాలకు కూడా సేవచేసే అభిప్రాయంతో తమ కార్యక్రమాలను సర్దుకోవాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

'శ్రీ మౌలానా భాషానీ జాడ తెలియదు'

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ప్రకటన

కలకత్తా, మే 15— పాకిస్తాన్ నేషనల్ అవామీలీగ్ పార్టీ నాయకుడు మౌలానా భాషానీ జాడ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి తెలియదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నిన్న రాత్రి అసెంబ్లీలో చెప్పారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ హరికృష్ణ కొంఠార్ అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ, శ్రీ మౌలానా భాషానీని రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధించలేదని, ఆయన జాడ తెలియదని శ్రీ అజయ్ ముఖర్జీ చెప్పారు.

పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారం

ఇండియాకు సమస్యఅయిందని ప్రధాని వ్యాఖ్య

అగర్తలా, మే 15 — పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారంగా ఎరిగిఉండబడిన తూర్పు బెంగాల్ విషయం ఇప్పుడు ఇండియాకు సమస్యఅయిందని ప్రధాని శ్రీమతి ఇందిరా నేడిక్కడ వ్యాఖ్యానించారు.

యుద్ధి కల్లోలితమైన బంగ్లాదేశ్ నుంచి ఇండియాలోకి వచ్చిన లక్షలాది శరణార్థులను పోషించవలసిన బృహత్తర బాధ్యత గురించి ప్రస్తావిస్తూ ఆమె అలా అన్నారు.

బంగ్లాదేశ్ సహాయ కమిటీకి 10 లక్షలు

ప్రధాని నిధినుంచి సమర్పణ

న్యూఢిల్లీ, మే 16—బంగ్లాదేశ్ సహాయ కమిటికి ప్రధాని సహాయ నిధినుంచి 10,19,892-42 రూపాయలు ఇచ్చారు.

ఇందులో ఆయిదు లక్షల రూపాయలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విరాళంగా ఇచ్చాయి.

మిగిలిన ధనం వ్యక్తుల నుంచి విరాళాల రూపంలో వచ్చింది.

ఇంతకుపూర్వం 1.57లక్షల రూపాయలు ఈ నిధినుంచి ఆ కమిటీకి ఇచ్చారు.

పెండ్లి విందులో ప్రమాదం

ఫ్రాన్సులో జరిగిన దుర్ఘటనలో 13 మంది మృతి

పారిస్, మే 16— ఇక్కడ ఒక పెండ్లి విందుకు వెళ్ళిన పదమూడుమంది దుర్మరణం చెందారు.

ఈ విందు ఏర్పాటుచేసిన ఒక భవనం లోని అంతస్తు కూలిపోయింది. విందుకు వచ్చిన వారిలో పదమూడుమంది ఒక లోతైన దానిలోకి పడిపోయారు. వారిలో పన్నెండు మంది నీటిలో మునిగి మరణించారు. ఒకరు ఆసుపత్రిలో మరణించారు.

వధూవరులు సురక్షితంగా వున్నారు.

ఈ దుర్ఘటన ఫ్రాన్సులోని కాలాడాస్ జిల్లాకు చెందిన నెలెస్ గ్రామంలో జరిగింది. అవుతుంది.

"తూర్పు బెంగాల్‌లో రక్తపాతాన్ని ఆపండి"

కేంద్ర ప్రభుత్వానికి రాజస్థాన్ ప్రదేశ్ కొత్త కాంగ్రెసు విజ్ఞప్తి

జైపూర్, మే 16— తూర్పుబెంగాల్‌లో రక్తపాతాన్ని ఆపడానికి, అక్కడ ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్న ప్రజాభిప్రాయాన్ని సమీకరించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని రాజస్థాన్ ప్రదేశ్ కొత్త కాంగ్రెసు కమిటీ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

ఏ.సి.సి. కార్యవర్గం నిన్న బంగ్లాదేశ్‌పై తయారుచేసిన ముసాయిదా తీర్మానంలో తూర్పు బెంగాల్ ప్రజలు ప్రారంభించిన స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరచింది. పాకిస్తాన్ సైనిక నియంతృత్వాధికారవర్గం, స్వాతంత్ర్య పోరాటాన్ని అణచివేయడానికి చేస్తున్న పాశవిక చర్యలను ఖండించింది.

తూర్పు బెంగాల్‌నుంచి వస్తున్న శరణార్థులకు సహాయం చేయడానికి ఉదారంగా నిధులు ఇవ్వవలసిందని ఆ తీర్మానంలో రాజస్థాన్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

వినాఖలో ఉక్కు ఫ్యాక్టరీస్థల పరిశీలన

హైదరాబాద్, మే 15— విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికి అవసరమైన భూమి లభ్యత, తరితర వివరాలను అవసరమైన ప్రాతిపదికపై హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ పరిశీలిస్తోంది. ఇందుకు సంబంధించి ఇటీవల సర్వేసంస్థ అధికారులు ప్రారంభించినట్లు నే డిక్కడ అధికారపూర్వకంగా తెలియచేశారు.

ఈ సర్వేలకు అయిదులక్షల 68 వేలు ఖర్చు అవుతుంది.

"వెనుకబడిన వర్గాలతో ఇతోధిక సన్నిహితత్వం"

విశాఖ సభలో కాంగ్రెసువాదులకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మే 16— సమాజంలో బలహీనవర్గాలకు చెందిన ప్రజల ఇబ్బందులు, సమస్యలను తెలుసుకొని, వాటిని అధికారుల ద్వారా పరిష్కరించడానికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకొనవలసిన కాంగ్రెస్ వాదులు, కార్యకర్తలు కృషి చేయాలని ఇక్కడ జరిగిన షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల మహాసభలో ప్రసంగించిన వ్యక్తులు సూచించారు.

విశాఖపట్నం టౌన్ కాంగ్రెస్ (కొత్త) ఆధ్వర్యాన ఈ నెల 13 వ తేదీ రాత్రి ఇక్కడ సి. వి. ఎం. హైస్కూలులో జరిగిన షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతుల వారి మహాసభకు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ ఎం. ఆర్. డీన్ అధ్యక్షతవహించారు.

సభలో దళితులు, రజకులు, నాయీబ్రాహ్మణులు, స్వర్ణకారులు, హరిజనులు తదితర వెనుకబడిన కులాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

సభా అధ్యక్షుడు డాక్టరు డీన్ ప్రసంగిస్తూ, బలహీన వర్గాలవారి ఇళ్ళకు వెళ్ళి వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకోవాలని ప్రదేశ్ కాంగ్రెసు అడేశించిందని, ఆ ఆదేశాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెసు కమిటి కార్యవర్గ సభ్యులు, బలహీనవర్గాలకు చెందిన ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకొనడానికి కృషి చేస్తున్నారని చెప్పారు.

వారు బలహీన వర్గాలువారు, వెనుకబడిన కులాలకు చెందినవారి ఇళ్లకు వచ్చి వారి కష్ట నిష్ఠురాలను తెలుసుకొనడం జరుగుతున్నదని, బలహీన వర్గాలకు చెందినవారిలో కొందరు తమ సమస్యలను వివరిస్తూ సమాధానాలను అంచనాలారని, మరి కొందరు నోటిమాటగా తమ బాధలను చెప్పుకున్నారని ఆయన తెలియజేశారు.

వృత్తి పన్ను, రద్దుచేయాలని లైసెన్సు విధానం తీసివేయాలని రజకులు కోరుతున్నారని, సమస్యపరిష్కారాలలో తమకు ఇతర్థలాలు మంజూరుచేయాలని దళితవారు కోరుతున్నారని డాక్టర్ డీన్ చెప్పారు.

తమ నాటుపడవలకు మోటారు ఇంజిన్లు అమర్చాలని దళితవారు అడుగుతున్నారని, షెడ్యూల్డు తరగతుల జాబితాలో తమ కులాలను కూడా చేర్చాలని కొందరిలు, నగరాలు, అమ్యోరుకులు కోరుతున్నారని, వారు కూడా ఇళ్ళస్థలాలు ఇవ్వాలని, పాఠశాలలు కల్పించాలని అభ్యర్థిస్తున్నారని అన్నారు.

సభలో మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ప్రసంగిస్తూ, బలహీన వర్గాల వారు విడివిడిగా సభలు జరుపుకోవాలని, తమ ఇబ్బందులు, సమస్యలను సభా ముఖంగా వెలుగులోకి తీసుకువిరావడం అవసరం అని అన్నారు.

ఆ విధంగా జరిగితే వారి సమస్యలు త్వరగా పరిష్కారం కావడానికి వీలవుతుందని ఆయన చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ, కాంగ్రెస్ వాదులు ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవాలన్న విషయం సభ జరవడంతో పూర్తి అయినట్టు తలపడరాదని అన్నారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోనడానికి నిర్దేశించిన ఈ కార్యక్రమం నిరవధికంగా కొనసాగుతుందని, సామాన్య ప్రజానీకం పరిశీలనలను సర్వదా గమనించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

విశాఖపట్నం మునిసిపల్ చైర్మన్ శ్రీ జి. వి. రమణ మాట్లాడుతూ, పౌరుల సమస్యలను పరిష్కరించడానికి మునిసిపాలిటీద్వారా జరుగుతున్న కృషిని వివరించారు.

హార్బర్ పథకం సభ్యులు శ్రీ ఎస్ ఆర్. ఎస్. అప్పారావయ్యలు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. ప్రసాదరావు, శ్రీ కంచాల కృష్ణమూర్తి, శ్రీ కాసరపు తాతారావు (లెక్చరర్) కూడా మాట్లాడారు. తొలుత టౌన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు సభికులకు స్వాగతం చెప్పారు.

జనరల్ ఇన్సూరెన్సు కంపెనీలకు కస్టోడియన్లు

దక్షిణ ప్రాంతానికి ముగురు నియామకం

బొంబాయి, మే 15— దక్షిణ ప్రాంతంలో జాతీయం చేసిన ఇన్సూరెన్స్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ముగురు కస్టోడియన్లను నియమించింది.

మద్రాసు ఇన్సూరెన్స్ కంపెనికి చెందిన శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తిని హైదరాబాద్‌లో గల హ

వెనుకబడిన ప్రాంతంగా నూజివీడు పరిగణన

ముఖ్యమంత్రికి శీఎం. ఆర్. అప్పారావు సూచన

లండన్‌లో జరుగనున్న అంతర్జాతీయ రంగస్థల మహాసభలకు భారతీయ ప్రతినిధిగా హాజరుకానున్న శ్రీ డి. కె. రావు

నూజివీడు, మే 16— శ్రీ యం. ఆర్. అప్పారావు (ఎం. ఎల్. ఏ) ఈ కింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రణాళికా పిట్టు బడిలో 10 వ శాతం వెనుకబడిన ప్రాంతాలకు కేటాయించడానికి నిర్ణయమైంది. ఇందులో 40 శాతం రాయలసీమకు 40 శాతం తెలంగాణాకు కేటాయించబడింది. పోతే మిగిలింది 20 వ శాతం. దీన్ని శ్రీకాకుళం, విశాఖ జిల్లాలతో కాక తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలకు కూడా కేటాయించవలసిన అవశ్యకత ఎంతైనా వున్నది.

"కోస్తా జిల్లాలలోని వెనుకబడ్డ మెట్ట తాలూకాలు రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకంటె ఏమంత అభివృద్ధిలో లేవు. అందువల్ల ఇదివరలో ప్రభుత్వం వారు ఈ ప్రాంతాలను ఆంధ్ర రాష్ట్రములోని వెనుకబడిన ప్రాంతాలలో చేర్చారు.

14 వ తేదీన ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ చొక్కారావు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పానింగ్ మంత్రి శ్రీ బ్రహ్మాణ్యాం చేసిన సంప్రతింపులలో ఈ ప్రాంతాల సంగతి రాలేదు.

"ఉదాహరణకు కృష్ణాజిల్లాలోని నూజివీడు తాలూకా తీసుకుంటే, కేవలం వర్షాధారంపైన ఆధారపడిన ఈ తాలూకా మొత్తంమీద క్రమముగా ఏ యేడు ఎంతలేదు ఎంతలేదు వుండవు తాలూకాలో ముఖ్యమైన వ్యాపార పంటలు పుగాకు, మామిడితోటలు వగైరా కూడా ప్రకృతి దయ మీద ఆధారపడి వున్నాయి ఇక్కడ అరేళ్ళుగా వరుసగా పంటలు పండడంలేదు. ప్రభుత్వం రెమిషన్ ఇస్తూనేవున్నది.

"ఈ సంవత్సరం పొగాకు తడిసినందున పుట్టిదరలు 1600 నుంచి 500 లకు పడిపోయినందున పండించిన ఖర్చులు కూడా రైతుకు గిట్టడం లేదు. మామిడి తోటలు కూడా పెనుగాలులకు, వడగళ్ళ వానకు పూర్తిగా నష్టపడినాయి. ఈ తాలూకా ప్రజలు ఇదేవిధంగా తరచు నష్టపడుతున్నారు. నూజివీడు తాలూకా వెనుకబడిన ప్రాంతమనుట నిస్సందేహం. ఈ విషయంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రద్ధతీసుకొని, ఈ ప్రాంతాల ప్రజలకు న్యాయం కలిగించవలసిన కోరుతున్నాను."

"ప్రభుత్వాదాయంలో నూటికి 80 వంతులు జీతభత్యాల కిందనే పోతున్నది"

అభివృద్ధి కార్యకలాపాలకు మిగులుతున్నది నామమాత్రమేనని

మాజీ మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి ప్రకటన

కర్నూలు, మే 16 — రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 80 శాతం మొత్తం ప్రభుత్వ నిర్వహణ వ్యవహారాలకే వినియోగమవుతున్నదని, 20 శాతం మొత్తం మాత్రం అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు అవుతున్నదని రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ కందుల ఓబుల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కడచిన మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధిని సాధించలేకపోయారు, అందోళనలకు సమ్మెలకే ఎక్కువ కాలం వినియోగమవుతున్నదని వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడంలోనే ప్రభుత్వం విమ్మనైపై వుండుతున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కొత్త ఆఫీసులను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, కొత్త ఆఫీసుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని శ్రీ ఓబులరెడ్డి అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో, ఆహారధాన్యాల వుత్పత్తి పెంచడానికి అవసరమయ్యే కార్మికుల కొరత ఏర్పడిందని, వారంతా పట్టణాలకు, నగరాలకు రావడంవల్ల ఈ స్థితి ఏర్పడిందని. ఎటుచూస్తే మోజువడి పొలాలలో పనిచేయడానికి గ్రామాలలోని యువకులు, కార్మికులు సిగ్గుపడుతున్నారని శ్రీ రెడ్డి తెలిపారు ముఖ్యమంత్రిని తాను బలపడుతున్నట్టు ఆయన చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం 2.50 లక్షల రూపాయల ఖర్చుతో ఈ జిల్లాలో ప్రాజెక్టు నిర్మించడానికి నిర్దేశించిన స్థలాన్ని సందర్శించారు. పాల ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిగా జరగాలని ఆయన చెప్పారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం పాలప్రాజెక్టు స్థలం వద్దకు రాగా ఆయన ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులు నినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరిపారు. వెంటనే పనిలో చేరవలసిందని మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

సుమారు 200 మంది ఉద్యోగులు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మోస్తున్న సాయంత్రం కారులో కొయిలకుంట్లకు వెడుతుండగా దారిలో ఆయన కారుపై రాళ్లు కోడిగ్రుడ్లు, టొమాటోలు విసిరారు. ఈనమయంలో వారు నినాదాలు చేశారు. అంతకు ముందు జె. సి. ఇ. సభ్యులు రెవెన్యూ మంత్రిని కలుసుకుని చర్చలు జరిపారు.

ఆంధ్ర ఇవలాంజికల్ లూథర్ చర్చి కార్యదర్శిగా తిరిగి ఎన్నికైన శ్రీ జి. కృపాదానం

సంజీవరెడ్డి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

శ్రీ మురార్జీ 45 నిమిషాలపాటు హిందీలో ప్రసంగించారు.

ప్రారంభంలో కొందరు ప్రతినిధులు శ్రీ దేశాయ్ ఇంగ్లీషులో మాట్లాడాలని కోరారు మరికొందరు శ్రీమురార్జీహిందీలోనే ప్రసంగాన్ని కొనసాగించాలని పట్టుబట్టారు.

శ్రీ మురార్జీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు:

"మనము విభేదాలను సృష్టించరాదు. కాంగ్రెసు దౌర్బల్యాలలో ఇదొకటి మనము పరైక్యంగా కృషిచేయాలి; ఎన్నో సమావేశాలలో హిందీ ప్రాధాన్యాన్ని గురించి నొక్కి చెప్పినప్పటికీ ఇంగ్లీషును ఎక్కువగా వినియోగించడం విచారకరం.

"పరువుపై [illegible] కీయ తీర్మానం బాగాలేదని చెప్పారు. కాని, ఎట్టి మార్పులు చేయవలెనో వారిలో ఒక్కరైనా సూచించలేదు."

రెండు కాంగ్రెసు పార్టీల మధ్య సమైక్యాన్ని సాధించాలన్న నూతనను త్రోసివేస్తూ శ్రీ దేశాయ్ ఇలా అన్నారు:

"మనము చేదుపడలేదు. కాని. వారు విడిపోయారు. మీరు ఈ మాతృసంస్థను ఏ విధంగా రద్దుచేయగలరు?

"అధోణిలో మాట్లాడడంవల్ల, కలహించడంవల్ల పార్టీ దుర్బలమౌతున్నది. ఆ ధోరణిలో మాట్లాడకుండా మేము ఎవరినీ నిరోధించడాలము. కాని, పరస్పరాలోచించి దాన్ని దుర్బలం కావించేవారికి మాత్రం స్థానం వుండబోదు.

"ప్రజాస్వామ్యానికి ముప్పు తొలగలేదు ఇట్టి పరిస్థితిలో మనము ప్రజలకి వెళ్ళి, ప్రజాస్వామ్య సోపలిజాన్ని, కాంక్షిస్తున్న పార్టీ విధానాన్ని గురించి ప్రచారంచేయడం మన కర్తవ్యం కావాలి.

"ప్రీపీపర్సులు రద్దు కావాలని పారీ కోరింది. కాని అది జరిగిన తీరును మాత్రం మనము వ్యతిరేకించాము. ఈ లక్ష్యాన్ని న్యాయంగా, సక్రమంగా సాధించాలనిమనము అభిలషిస్తున్నాము."

డాక్టర్ చలపతిరావు ప్రసంగం

ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగిస్తూ, వాస్తవ సోపలిజం సాధించడానికి అన్ని ఉత్పత్తి సాధనాలపైన "సోషల్ కంట్రోల్" అవసరమని చెప్పారు. అర్థిక విధానాన్ని మార్చాలని ఆయన వాదించారు.

తెలంగాణా సమస్యను ప్రస్తావించి, వెంటనే ఆ సమస్యను పరిష్కరించకపోతే, భారతదేశంలో మరొక "బంగ్లాదేశ్" ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

నాయకత్వంపై ప్రతినిధుల విమర్శ

కార్యకర్తల ముందు నిర్దిష్ట కార్యక్రమం వు పడంలో విఫలమైనందుకు, మధ్యంతరం ఎన్నికల సందర్భంలో "మూత రహిత పొత్తులు" పెట్టుకున్నందుకు నాయకత్వాన్ని రెండవరోజున సమావేశంలో ప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు.

శ్రీ కొండయ్య ప్రసంగం

ఆర్థిక, రాజకీయ తీర్మానంపై రెండవ రోజు చర్చలో అంధ్రకు చెందిన శ్రీ జి.సి. కొండయ్య పాల్గొంటూ, తన నాయకత్వాన ప్రజాస్వామిక, సోషలిస్టు శక్తులన్నిటిని సమీకరించి చరిత్రాత్మక పాత్రను ప్రతిపక్ష కాంగ్రెసు నిర్వహించాలని, లేకపోయినట్లయితే విస్తృతమైన ప్రజాఉద్యమాన్ని పారీ నిర్మించలేదని చెప్పారు.

ఉద్యోగం సంపాదించేవరకు ప్రతి నిరుద్యోగికి నెలకు 100 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని పార్టీ ప్రతిపాదించాలని శ్రీ కొండయ్య సూచించారు.

పశ్చిమబెంగాల్ ప్రతినిధి శ్రీ ప్రభాత్ పాలిట్ ప్రసంగిస్తూ, పార్లమెంటులో ప్రీపీ పర్సుల రద్దు బిల్లును పార్టీ వ్యతిరేకించడం ద్వారా పెద్ద తప్పు చేశామని గుర్తుచేశారు. రాష్ట్రాలలో కార్యకర్తలను, ప్రత్యేకించి మైసూరు, గుజరాత్‌లలో — "సూత్రరహిత పొత్తులను" అంగీకరించడమని వత్తిడి చేయడంవల్ల. ప్రజల దృష్టిలో పార్టీ ప్రతిష్ట దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

మధ్యంతరం ఎన్నికల సందర్భంగా ఎలెక్షన్ కమిషన్ అక్రమాలు చేసిందన్న ఆరోపణలకు సంబంధించిన సేరాను తీర్మానంనుంచి తొలగించాలని శ్రీ పాలిట్ సూచించారు.

యారన్ను వాస్తవాన్ని నాయకత్వం అంగీకరించాలని ఆయన కోరారు. అందువల్ల. ఎన్నికలలో కొన్ని లోపాలు జరిగినప్పటికీ. అక్రమాలు జరిగాయని చెప్పడం సరికాదని శ్రీ పాలిట్ అన్నారు.

గుజరాత్ ప్రతినిధి శ్రీ ప్రతుదాస్ పట్వారీ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని పొందాలంటే, మహాత్మా గాంధి ప్రకటించిన నిర్మాణ కార్యక్రమాన్ని పార్టీ ప్రారంభించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రయోజనకరమైన పాత్ర నిర్వహించాలనుకొనే కార్యకర్తలకు తీర్మానంలో నిర్మాణ కార్యక్రమం ఏదీ సూచించలేదని ఆయన అన్నారు "సిండికేట్ పాలన"ను పార్టీ సాధారణ సభ్యుడు ఇంక ఏ మాత్రం సహించడని శ్రీ పట్వారీ నాయకత్వాన్ని హెచ్చరించారు.

అధికార కాంగ్రెసుతో ఐక్యత అన్న ప్రసంగాలను నాయకత్వం కట్టిపెట్టాలని ఆయన కోరారు.

ఆ సమస్యను సజీవంగా వుంచడంవల్ల కార్యకర్తలలో గందరగోళం మాత్రం ఏర్పడుతుందన్నారు.

కేరళ ప్రతినిధి శ్రీ సి. థామస్ ప్రసంగిస్తూ, కొన్ని షరతులతో తీర్మానాన్ని బలపర్చారు.

విదేశీ బ్యాంకులన్నింటిని జాతీయంచేయాలని, 18 సంవత్సరాల వయస్సు వచ్చిన వారందరికీ ఓటుహక్కు వుండాలని పార్టీ కోరాలని ఆయన సూచించారు.

శ్రీ పాటిల్ ప్రసంగం

"ప్రజాస్వామ్యం రక్షణ"ను చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ ఎస్.సి. సేన్‌వర్మను ఆ పదవి నుంచి తొలగించాలని ప్రతిపక్షం కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు కోరారు.

రాజకీయ ఆర్థిక పరిస్థితి తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంలో జోక్యం కలిగించుకొని శ్రీ పాటిల్ ఈవిషయంచెప్పారు. శ్రీ సేన్‌వర్మ చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌గా కొనసాగినంతకాలం దేశంలో ప్రజాస్వామ్యానికి రక్షణలేదని, అందువల్ల "ఆ పెద్దమనిషి పోవాలని"వి ఆయన అన్నారు.

పార్లమెంటులో మధ్యంతరం ఎన్నికల సమస్యను ప్రస్తావించినప్పుడు కొద్దికాలంలో ఏర్పాట్లుచేయడం పూర్తికాదు కాబట్టి మధ్యంతరం ఎన్నికలకు అవకాశంలేదని చెప్పారు. తరువాతి ఆరువారాల వ్యవధిలో ఏర్పాట్లు పూర్తి అవుతాయని శ్రీ సేన్‌వర్మ చెప్పినప్పుడు, ఇది అవకాశంగా తీసుకొని, మధ్యంతరం ఎన్నికలకు ప్రధాని ఉత్తరువు లిచ్చారని శ్రీ పాటిల్ చెప్పారు.

ఎన్నికలలో ఓటమిని తమ పార్టీ అంగీకరించింది. అయినప్పటికి, బ్యాలెట్‌బాక్స్ పవిత్రతను కాపాడాలని కోరేహక్కు పార్టీకి వుందని ఆయన అన్నారు.

పాతకాంగ్రెసును ప్రజలు త్రోసివేస్తారని కొంతమంది సభ్యులు చెప్పిన విషయాన్ని శ్రీ పాటిల్ ఖండిస్తూ ప్రాతినిధ్య విధానంవుంటే పార్టీకి లోకసభలో కనీసం 80 స్థానాలు వచ్చి వుండేవని శ్రీ పాటిల్ చెప్పారు.

ఈ తీర్మానం సంస్థపట్ల కార్యకర్తల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తున్నదని. సంస్థ తప్పనిసరిగా వుండాలని ఆయన అన్నారు. లొంగిపోవాలనేవారికి సంస్థలో స్థానంలేదని ఆయన స్పష్టంచేశారు.

ఎన్నికల పరిణామాలపై విస్తృత చెందవలదని. ఎన్నికలతీర్పు పార్టీ సభ్యులకు ఒక గుణపాఠమని ఆయన అన్నారు. ప్రజా విశ్వాసం తిరిగి పొందేవిధంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

అధికారపార్టీ ఇచ్చిన "పేదరికం తొలగిందండి" అన్న నినాదాన్ని శ్రీ పాటిల్ పరిహాసం చేశారు. ఈ కార్యక్రమం ఏదో ఒక రూపంలో అవిభక్త కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో గత అయిదు ఎన్నికల వందర్భంలోను ప్రముఖంగానే పేర్కొనడం జరిగిందని ఆయన చెప్పారు.

జనరల్ ఇన్సూరెన్సు జాతీయం చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సు విషయం ప్రస్తావించి. ఈ అంశం అవిభక్త కాంగ్రెసునుంచి దొంగిలించింది. జాతీయం చేయాలని కోరింది శ్రీ కామరాజ్ అని శ్రీ పాటిల్ చెప్పారు.

జీవిత భీమాసంస్థ జాతీయకరణలోపాటు ఇది చేసివుండవలసిందని ఇప్పటికే చాలా ఆలస్యమైందని ఆయన అన్నారు.

వ్యక్తి ఆదాయధారణని ప్రధాని శ్రీమతి గాంధి ఎక్కువ చేస్తున్నారని శ్రీ పాటిల్ ఆరోపించారు. ఎన్నికలలో గెలవడానికి ఉపయోగపడి నప్పటికీ, వ్యక్తి ఆదాయం చాలా చెడ్డదని ఆయన అన్నారు.

"కుటుంబనియంత్రణ సాధనకు వివాహాల వయస్సు పెంచడం అవసరం"

—శ్రీ కృష్ణమూర్తి నాయుడు సూచన

("ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

విశాఖపట్నం, మే 16— ఆంధ్రప్రదేశ్ యువకార్మిక సంఘం మూడు రోజులపాటు ఇక్కడ సత్రహాలలో కుటుంబనియంత్రణపై జరిగిన గోష్ఠి 13 వ తేదీ రాత్రి పూర్తిఅయింది.

గోష్ఠి ముగింపు సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ఉపన్యసిస్తూ జనాభా పెరుగుదలను అదుపుచేయడానికి వివాహాలకు నిర్దేశించిన వయోపరిమితిని పెంచవలసిన అవసరం వున్నదన్నారు.

సభకు విశాఖపట్నం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎస్. సీతారామరాజు అధ్యక్షత వహించారు. ఇండియన్ అసెంబ్లీ ఆఫ్ యూత్ చైర్మన్ శ్రీ రవిశర్మ ప్రసంగించారు.

తొలుత సెమినార్ కన్వీనర్ శ్రీ డి. కొండలరావు అతిథులకు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. ఎస్ గుప్తా వందన సమర్పణ చేశారు.

గత మంగళవారంనుంచి మూడురోజులపాటు ఇక్కడ జరిగిన సెమినారును రాష్ట్ర ఆటవీశాఖ మంత్రి శ్రీ ఎస్ సూర్యనారాయణ రాజు ప్రారంభిస్తూ విశాఖపట్నం జిల్లా వాసులు అమాయకులు అని, వారు తెలంగాణా, బంగ్లాదేశ్ ప్రజలమాదిరి అందోళన చేయలేదని అన్నారు.

ఈ జిల్లాలోని అధికారులలో చాలమంది జిల్లా కలెక్టర్ నుంచి గ్రామసేవకుడివరకు గల అధికారులు బయట ప్రాంతాలనుంచి వచ్చిన వారేనని, సరిగా కూర్చుని వున్న అధికారులు జిల్లా పరిషత్తు కార్యదర్శి జిల్లా వెటర్నరీ మెడికల్ ఆఫీసర్, అడిషనల్ అధికారి ఇతర జిల్లాలనుంచి వచ్చినవారేనని ఆయన పేర్కొన్నారు. పెద్దపెద్ద అధికార్ల పదవులలో ఇతర ప్రాంతాలవారిని నియమించినప్పటికి దానిని గురించి తానేమీ ఎదించుకోనడం లేదన్నారు. మిగిలిన ఉద్యోగులలో చైనా ఈ జిల్లా వారిని నియమించాలని మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు సూచించారు. సభకు ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ బి. సర్వేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కవిభేర్ సెమినార్ వర్చనీయాంశాలు సభలో తెలియచేశారు. తొలుత శ్రీ ఎ. ఎస్. గుప్తా సభికులకు స్వాగతం చెప్పారు.

సెమినార్‌లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 28 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సెమినార్‌లో పాల్గొన్న వారికి శ్రీమతి శకుంతలానాయర్ సర్టిఫికెట్లు బహూకరించారు. శ్రీ డి. కొండలరావు వందన సమర్పణ చేశారు.

ఫ్యామిలీ ప్లానింగ్ ప్రాజెక్టుకు చెందిన ఇండియన్ అసెంబ్లీ ఆఫ్ యూత్, వరల్డ్ అసెంబ్లీ ఆఫ్ యూత్ ఈ సెమినార్‌ను ఏర్పాటుచేశాయి.

విజయవాడలో పారిశుద్ధ్యం

చురుకుగా కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మే 16— నందిగామ, తిరువూరు, గుణదల, విజయవాడ పరిసర ప్రాంతాలనుంచి సుమారు మూడువందల మంది అడవారు, మగకూలీలు ఇక్కడకు వచ్చి అనుదినం ఇక్కడ వీధులను శుభ్రం చేయడం, మురికి కాల్వల బాగు చేయడం జరుగుతున్నది. వీధులనుతుడిచి, కార్యక్రమానికి సమ్మెదారులు ఎవ్వరు అడ్డు రావడం లేదు.

కాంట్రాక్టికంగా పని చేసే కార్మికులకు రోజుకు అయిదు రూపాయలు ప్రభుత్వం ముట్టచెబుతున్నది. కార్మికులందరకు పోలీసులు తగురక్షణ కల్పిస్తున్నారు. ఎడియంలో వారికి వసతులు కల్పించారు.

వీధులలోని చెత్త, చెదారాన్ని తీసుకు వెళ్లేందుకుగాను సుమారు పది లారీలను నియమించారు. ఈ నెల 12, 13, 14, 15 తేదీలలో సుమారు వందలారీల తుక్కును ఎత్తివేశారు.

ఇంతవరకు లీనెంట్‌రోడ్డు, ఏలూరు రోడ్డు, కాంగ్రెస్ ఆఫీసురోడ్డు కృష్ణలంక, డోన్కర్‌రోడు కాశేశ్వరరావు మార్కెట్, చేపలమార్కెట్, బ్రాహ్మణవీధి జె డి. ఆసుపత్రిరోడ్డు వాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంచేసి, మందులు, ముగ్గు మొదలైనవి చల్లారు.

అంటువ్యాధులు ప్రబలకుండా కలరా ఇంజక్షనులు ఇస్తున్నారు. వీధులను పరిశుభ్రంచేసే కార్యక్రమంలో రక్షణ ఇచ్చేందుకు వైర్లెస్ట్రాయికింగ్ పోర్టు, రిజర్వుడు అరిష్టు పోలీసు, శాంతి భద్రతల కాపలకు చెందిన పోలీసు పాల్గొంటున్నారు.

వచ్చిన డి ఎస్.పి. శ్రీ ఎ.ఎస్.ఎస్. రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వెంకటరత్నం, సబ్ కలెక్టర్ శ్రీ మిశ్రా, జాయింట్ కలెక్టర్ శ్రీ వెంకటేశ్వరరావు, మునిసిపల్ హెల్తు ఆఫీసర్ ప్రభృతులు పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నది.

ఉద్యోగుల సమ్మెకు శ్రీ రత్న సభాపతి మద్దతు

కడప, మే 16 — నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర శాసన సభ్యుడు శ్రీ బి. రత్నసభాపతి ప్రసంగిస్తూ తాను ఉద్యోగుల సమ్మెను బలపరచడానికి గల కారణాలను వివరించారు. ఉద్యోగుల కోర్కెల విషయంలో ముఖ్యమంత్రి అవలంబిస్తున్న వైఖరిని ఎత్తిచూపారు.

ఉద్యోగుల కోర్కెలను సానుభూతితో పరిశీలించి వాటిని మన్నించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు ఉద్యోగుల సమ్మె పరిణామం తలెత్తిన పరిస్థితులను మెరుగుపర్చడానికి సత్వరవర్యలు తీసుకోవాలని వుద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కారం చేయాలని ఆయన [illegible] పరిశీలిస్తున్నారు.

నాటకాల పోటీ సందర్భంలో బహుమతి ప్రదానం

హైదరాబాద్, మే 16— ఒకతాలి, సమాజిక, మత, ఆర్థిక, రాజకీయరంగాలలో నాటకాల ప్రభావం ఎంతైనా వున్నదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. జమీరయ్య అన్నారు.

భారత జాతీయ రంగస్థల 20 వ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించబడిన నాటక పోటీలలో గెలుపొందినవారికి ఆయన బహుమతి ప్రదానం చేశారు.

మొన్నరాత్రి ఇక్కడ జరిగిన నాటకాల పోటీల బహుమతి ప్రదాన సభకు రాష్ట్ర ఎన్నికల సర్వీసు కమిషన్ చైర్మన్ శ్రీ కంకర్ జడ్జి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ రామేశ్వరరావు సంఘం సాధించిన అభివృద్ధిని వివరిస్తూ వివేదికను చదివారు.

ప్రొద్దుటూరు తాలూకా గ్రామంలో కొట్లాట: ఇద్దరి మృతి

కడప, మే 15— ప్రొద్దుటూరు తాలూకా రాజుపాలెం పోలీసు స్టేషన్ పరిధులలోని చెన్నుపరాజుపల్లిలో గత శుక్రవారం రాత్రి జరిగిన తగాదా కారణంగా గ్రామంలోని ఇరువర్గాల వారి మధ్య జరిగిన కొట్లాటలో ఇద్దరు మృతి చెందారు. వారిలో ఒకరు అక్కడికక్కడే మరణించారు రెండవ వ్యక్తి అనుపత్రిలో మరణించాడు.

మూడు స్థానాలలో ముఖాముఖి పోటీ

చివరకు బెంగాల్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో

కలకత్తా, మే 16— పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి జరగబోయే నాలుగు ఉపఎన్నికలలో మూడింటిలో అధికార ప్రకాస్థానమైన సంయుక్త అభ్యర్థులకు, మార్క్సిస్టు పార్టీ అభ్యర్థులకు మధ్యనే పోటీ జరుగుతుంది.

దర్భాంగ్ జిల్లా నిదాన్, కతాల్‌పూర్ బోరాజిగ్, కొచ్చిబిహార్ నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీ జరుగుతుంది. ఒక్క దిప్ నియోజకవర్గంలో ముక్కోణపుపోటీ జరుగుతుంది.

ఉపసంహరణల అనంతరం ఈ నాలుగు నియోజకవర్గాలలోను మొత్తం రెండువందల మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

సంధ్యాలలో విద్యార్థి దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంధ్యాల, మే 16—మొన్న సాయంత్రం స్థానిక కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి వి. వెంకటకృష్ణ అనే 17 సంవత్సరాల బాలుడు ఇక్కడ ఒక చెరువుకు వెళ్ళి ఈత కొడుతూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. వెంటవున్న అతని సోదరుడు నీటినుంచి బయటకు లేదుదానికి ప్రయత్నించినప్పటికి ప్రయోజనం లేకపోయింది వారి తండ్రి మద్దిపట్ల (సెంట్రల్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్) విడుదు హ్యూద్రోగం వల్ల మృతి చెందారు.

ఉద్యోగుల సమ్మె

నాల్గవ తరగతి సిబ్బందికి బియ్యం పంపిణీ

కొత్తగూడెం, మే 16— కొత్తగూడెం ఉద్యోగులకు కాయింట్ కౌన్సిల్ ఆధ్వర్యాన ఇక్కడి పాదమంది నాల్గవ తరగతి ఉద్యోగులకు విడివిడిగా 25 కిలోల చొప్పున బియ్యం పంచిపెట్టారు.

ఉద్యోగుల ఊరేగింపు

విజయవాడ, మే 16— తిరువతిలో జరిగిన పోలీసు కాల్పులలో మృతి చెందినవారి పట్ల సానుభూతి ప్రకటిస్తూ స్థానిక ప్రభుత్వోద్యోగులు విన్న ఇక్కడ ఎస్. జి. ఓ. హోం నుంచి ఊరేగింపు జరిపారు. ఊరేగింపు అనంతరం జరిగిన సభకు పశ్చిమ కృష్ణా జిల్లా ఎస్. జి. ఓ. సంఘ అధ్యక్షుడు శ్రీ ఏ. రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు హరినారాయణ, కె. గాంధి, కె. ఆదిశేషయ్య, జి.ఎల్. ఎన్. శర్మ, కె. శ్రీనివాసరావు, ఎం. భాస్కరరావు, సిహెచ్. వెంకటరత్నం, ప్రభృతులు ప్రసంగించారు.

తిరువతిలో జరిగిన పోలీసు కాల్పులను ఖండిస్తూ సభలో తీర్మానం చేశారు.

కాల్పులలో మృతి చెందిన వారికుటుంబాలకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. 12 వ తేదీ సాయంత్రం స్థానిక ఎస్. జి. ఓ. హోం వద్ద పోలీసులు జరిపిన లాఠీ ఛార్జి మరియు వాయు ప్రయోగాన్ని ఖండిస్తూ మరో తీర్మానంచేశారు.

కనిగిరి

కనిగిరి, మే 16— స్థానిక ఉద్యోగులు మొన్న నల్లబడ్జీలు ధరించి పట్టణ వీధులలో ఊరేగింపు జరిపారు. ఊరేగింపు అనంతరం జరిగిన సభలో శ్రీయుతులు వి. హనుమంతరావు, ఎస్. కె. మొహిద్దీన్, ఎస్. కె. జానీం ప్రసంగిస్తూ, తిరువతిలో పోలీసులు జరిపిన కాల్పులను ఖండిస్తూ కాల్పులలో మృతిచెందినవారివట్ల సానుభూతి ప్రకటించారు.

పోలీసు కాల్పులలో మృతిచెందినవారి పట్ల సంతాపం ప్రకటిస్తూ సానుభూతి తీర్మానంచేశారు.

సభకు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

పర్చూరు

ఉద్యోగుల జాయింట్ కౌన్సిల్ [illegible] శాఖ సభ్యులు ఈనెల 13 న ఇక్కడ సమావేశమై తిరువతి, హైదరాబాద్ ప్రాంతాలలో శాంతియుతంగా ప్రదర్శనలు జరిపిన ఉద్యోగులపై పోలీసులు లాఠీఛార్జి జరిపి, వారిని అరెస్టు చేయడంపట్ల విరసన ప్రకటించారు. తిరుపతిలో పోలీసులు జరిపిన కాల్పులను ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు. పోలీసు కాల్పులలో మృతిచెందిన ఉద్యోగి పట్ల సంతాపం ప్రకటించారు.

మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు. సమావేశానికి నల్లవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ కె. ఎల్లయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో శ్రీయుతులు ఆర్. దిలీప్‌సింగ్, వైకుంఠం, చన్నంకోరెడ్డి (జె.సి.ఇ. కన్వీనర్) ప్రసంగించారు.

మహబూబాబాద్ ఉద్యోగుల కౌన్సిల్ నిర్ణయం

మహబూబాబాద్, మే 16— 12వ తేదీన తిరువతిలో జరిగిన పోలీసు కాల్పులలో మృతిచెందిన తిరువతి దేవస్థానం ఉద్యోగి పట్ల సంతాపం ప్రకటిస్తూ, మహబూబాబాద్ జె.సి.ఇ. సభ్యులు ఈ నెల 13 న ఇక్కడ జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఒకతీర్మానం చేశారు. కాల్పులలో గాయపడిన మరో ఇద్దరివట్ల సానుభూతి తెలిపారు. కాల్పులలో మృతిచెందిన ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి సమావేశం నిశ్చయించింది. కాల్పులలో మృతులవట్ల సంతాప [illegible] సమావేశ సభ్యులు [illegible]

శ్రేష్ఠమైనది + చౌక తక్కువ ధర
అమర్‌కోస్
ప్యూర్ గ్లూకోస్ పవుడర్
శ్రేష్ఠ శక్తికి బలమునకు
50, 100 & 450 గ్రా. పాకెట్లు
అమర్‌కోస్ పి. లి. 515, మద్రాసు-3. 164460 బొంబాయి-10

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
28-5-71 సంచిక ప్రత్యేక ఆకర్షణలు
40 ప

"పరదేశి" చిత్రం
చూసే ప్రేక్షకులకు
ముఖ్య గమనిక

* హిందీభాషలో కొన్ని వేల ప్రతులు అమ్ముడయిన ఒక నవల ఆధారంగా ఈస్ట్‌మన్ కలర్‌ల సరికొత్తగా నిర్మింపబడింది
ఈ "పరదేశి" చిత్రం
* ఇప్పుడు ఉత్తర హిందుస్తాన్‌లో విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న యీ చిత్రాన్ని ఈ దిగువ కేంద్రాలలో నేడే చూడండి.

విజయవాడ — శ్రీ మారుతీలో
వైజాగ్ — జగదాంబా
70 MM (A C
రాజమండ్రి — అప్సర
శ్రీ వెంకటరమణా రిలీజ్
SUVARNA

ఏమండీ! అప్పుడే తల నెరుస్తుందేమిటండీ!
అది బాల నెరుపే!

ముఖ్య ప్రకటన



కొత్త 1971 మోడల్ లెదర్ ప్రూఫ్ బిలీఫోర్ 4 బాండ్ ట్రాన్సిస్టర్ కలర్ కైట్‌తో గోల్డన్ కాబినెట్లో అమర్చబడినవి. ఇవుడు నెలకు రు. 10/-లు వాయిదాపై కొనండి. 5 సంవత్సరములు గ్యారంటీ. ధర రు. 260/-కు తగ్గించబడినది. కొనదలచినవారు పూర్తి పేరు, సరియైన అడ్రెసు ఇంగ్లీషులో తెలపాలి. వస్తువులు పార్శెలద్వారా పంపబడును.

WIRELESS CORPORATION,(A.J) Gandhinagar, Delhi-31

చర్మ వ్యాధులు

ఆర్. శంకరనారాయణన్, బి.ఎ., బి.ఎల్.. సిద్ధవిధానంలో విస్తృత పరిశోధనలు కావించి ఎగ్జిమా, చర్మం పొట్టుట, రసికారుట, బ్రోరిసిస్, (స్కాలీ పార్మేషన్), స్పర్శజ్ఞానం లేకపోవుట, నల్లమచ్చలు యింకా యితర దీర్ఘ చర్మ వ్యాధులకు విశిష్టమైన చికిత్సలను కనిపెట్టారు. రోగులు అయనను ఈ క్రింది కేంద్రాలలో కలుసుకొని మందులు తీసుకోవచ్చు.

అయనను కలుసుకోలేని రోగులు తమ వ్యాధి వివరాలను ఇంగ్లీషులో మందులను పోస్టుద్వారా తెప్పించుకోవచ్చు.

గుర్తించగలదా అని అడిగిన ప్రశ్నకు అవసరమైన మార్పులను తప్పకుండా చేసి ప్రశ్నకు సమాధానం ఇవ్వబడును.

: 19-5-71, హోటల్ ప్రీమాస్, ఫ్లై వే స్టేషన్ దగ్గర.
మదనపల్లి : 20-5-71, అశోక్ లాడ్జి, బస్‌స్టాండ్ వద్ద.
చిత్తూరు : 21-5-71, యం. యస్. ఆర్. లాడ్జి.

Ananda Vaidyasalai,
PALANI (Tamil Nadu)

మంచి తిండికి మంచి వంట ఉండాలి
తుషార్
వనస్పతితో
వండండి
తుంగభద్ర ఇండస్ట్రీస్
లిమిటెడ్.
కర్నూలు.

Printed and Published by K. L. N Prasad at Andhra Printers Ltd Vijayawada-2,
Editor : Narla Venkateswara Rao.

తూర్పు బెంగాల్ శరణార్థులకు ఇండియా సహాయం

సమితి డిప్యూటి హైకమిషనర్ సంతృప్తి

ప్రపంచదేశాల తోడ్పాటు లభించగలదని ఆశాభావం

కలకత్తా, మే 16—

బంగ్లాదేశ్ శరణార్థుల పునరావాసానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిపట్ల ఐక్యరాజ్య సమితి శరణార్థుల డిప్యూటీ హైకమిషనర్ చార్లెస్ మేస్ సంతృప్తిని వ్యక్తపరచారు

అస్సాం, త్రిపురలలోని బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాలను ఆయన సందర్శించి నిన్న ఇక్కడికు వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తతతో వ్యవహరిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఈ భారాన్ని మోయడంలో ఇతరదేశాలు కూడా ముందుకు రాగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు. తాను ఢిల్లీలో అధికారులతో సంప్రతింపులు జరిపిన తరువాత జినీవాకు వెళ్ళి, తన నివేదికను అందజేయగలనని, ఆ నివేదిక ప్రాతిపదికపై సమితికి చెందిన వివిధ సహాయసంస్థలు సముచిత నిర్ణయాలు చేయగలవని అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులను తిరిగి తూర్పు బెంగాల్‌కు పంపడం సాధ్యపడగలదా అని పత్రికలవారు అడిగినప్రశ్నకు ఆయనజవాబు చెబుతూ తూర్పు బెంగాల్‌లో పరిస్థితిపై అది ఆధారపడివుందని అన్నారు. బంగ్లాదేశ్ శరణార్థులు తిరిగి స్వగృహాలకు వెళ్ళాలనే ఉద్దేశంతో వున్నారని తాను భావిస్తున్నానని అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులను ఇతర దేశాలకు పంపాలనే ప్రతిపాదన ఆచరణ యోగ్యమైనది కాదని అన్నారు.

60 లక్షల మంది బంగ్లాదేశ్ శరణార్థులు

వచ్చే వారాలలో తూర్పు బెంగాల్ శరణార్థుల సంఖ్య 60 లక్షలకు పెరగవచ్చునని పశ్చిమ బెంగాల్ అధికారులు అంచనా వేస్తున్నారు.

తూర్పు బెంగాల్‌నుంచి రోజుకు లక్ష మంది శరణార్థులు పశ్చిమ బెంగాల్‌కు వస్తున్నారు.

పశ్చిమబెంగాల్, త్రిపుర, మేఘాలయ, అస్సాం రాష్ట్రాలలో మొత్తం 28 లక్షలమంది శరణార్థులున్నారని కేంద్ర ప్రభుత్వ పునరావాస [illegible] సమితివారు ప్రదర్శించిన [illegible] రావాస కార్యక్రమాల [illegible] ముందుగా సిద్ధంచేసిన పథకాలు చెప్పితిన్నాయి.

శరణార్థుల విషయంలో రోజుకు 16 లక్షల రూపాయల వ్యయాన్ని భరించవలసి వస్తున్నది. ఈ మొత్తం శరణార్థులలో దాదాపు సగంమందికి మాత్రమే వ్యయపరచుతున్నారు.

మిగిలిన సగంమంది బంధువులతో వున్నారు.

బంధువుల, మిత్రుల గృహాలలో వున్న శరణార్థులు కూడా తమకు ఆహారధాన్యాలు సమకూర్చి చేయాలని కోరుతున్నారు. వారికి ఇట్టి సహాయం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసికొనవలసి వుంది.

సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించితే శరణార్థులకింద ప్రతి రోజు దాదాపు 32 లక్షల రూపాయలు వ్యయపరచవలసి వస్తుంది.

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

తూర్పు బెంగాల్ శరణార్థుల రాకతో తలెత్తిన శాంతిభద్రతల పరిస్థితిని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అప్రమత్తతతో గమనిస్తున్నది.

హోమ్‌గార్డ్సును, ఇతర వాలంటీర్ దళాల సభ్యులను ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పూర్తిగా వినియోగిస్తున్నదని అధికార ప్రతినిధి తెలిపారు.

శరణార్థుల శిబిరాలలో ప్రాథమిక ఉపాధ్యాయులను వినియోగించాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాలలలో శరణార్థులను వుంచడంతో ఉపాధ్యాయులకు పట్టే పని లేకుండా పోయింది. అందుచేత వారి సేవలను ఆ విధంగా వినియోగించుకొనాలని నిర్ణయించారు.

శరణార్థులు రావడంతో స్థానికంగావున్న వారికి పనులు చూపించే అవకాశం లభించింది.

సరిహద్దు ప్రాంతంలో శాంతి భద్రతల పరిస్థితి అసాధారణంగా లేదని, అయితే చెదురు మదురుగా కొన్ని సంఘటనలు జరిగాయని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

సరిహద్దు ప్రాంతంలో పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయడానికి చర్యలు గైకొన్నట్టు ఆయన తెలిపారు.

అదనపు పోలీసుల బలాన్ని సమీకరించే ఆర్థిక స్తోమత పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు.

త్రిపురలో శరణార్థుల సమస్య

త్రిపురకు ప్రతిరోజు సగటున 30 వేల మంది బంగ్లాదేశ్ శరణార్థులు వస్తున్నారు.

త్రిపుర జనాభాలో ఇది నూటికి రెండు వంతులు.

ప్రపంచ శాంతి అపెంబ్లీ పార్లమెంటరీ గ్రూపు నిన్న బంగ్లాదేశ్‌పై భారతీయ ప్రతిపత్తిపక్షం ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించింది.

తూర్పు బెంగాల్‌లో దమననీతిని అరికట్టాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించాలని ఆ తీర్మానంలో కోరారు.

పాకిస్తాన్ సైనిక నియంతృత్వం తూర్పు బెంగాల్‌లో జరుపుతున్న మూకుమ్మడి హత్యాకాండవల్ల ఆ తీర్మానంలో విరవన తెలిపారు.

తీర్మానాన్ని శ్రీ భూపేష్‌గుప్త ప్రతిపాదించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ తూర్పుబెంగాల్ సందర్శన

పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ యాహ్యాఖాన్ వచ్చే నెలలో తూర్పుబెంగాల్ సందర్శిస్తారని తూర్పుబెంగాల్ గవర్నరు అమీర్ అమిన్ తెలిపారు.

అనామీలీగ్‌తో బోటీచేసి పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీకి ఎన్నికయిన నూరుల్ అమిన్ ఇటీవల పాకిస్తాన్ ప్రెసిడెంట్‌ను కలుసుకొన్నారు.

నలుగురు పాకిస్తాన్ ఎడిటర్లపై కేసు

మార్షల్ లా నిబంధనలను ఉల్లంఘించినందేరకి లాహోర్‌కు చెందిన నలుగురు ఎడిటర్లను పైనిక న్యాయస్థానంలో విచారిస్తారు.

ఈ నలుగురు ఎడిటర్లు ఉర్దూ దినపత్రికలకు చెందినవారు.

జర్మన్ పార్లమెంటేరియన్‌ల విమర్శ

తూర్పు బెంగాల్‌నుంచి ఇండియాకు శరణార్థులు వస్తున్నతీరు మున్నెన్నడు చరిత్రలో కనివిని ఎరుగనిది అని జర్మన్ ఫెడరల్ పార్లమెంటు సభ్యులు అభిప్రాయపడ్డారు. [illegible] జర్మన్ పార్లమెంటులో జరిగిన చర్చలో వారు పాల్గొన్నారు.

డాక్టర్ మైనికె మాట్లాడుతూ, తూర్పు బెంగాల్ సంఘటనలపై ప్రపంచం మౌనంగా వుండడంపట్ల తీవ్రమైన దాడిను వ్యక్తపరచారు.

సమితిపై ఈ విషయంలో పత్రిడి తీసుకురాకుండా ప్రపంచ రాజ్యాలు చూస్తు కూర్చున్నాయని ఆయన విమర్శించారు.

మరొక సభ్యుడు టాబెర్ట్ మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సహాయ చర్యలు తూర్పు బెంగాల్‌లో కొనసాగించడానికి పాకిస్తాన్ ప్రభుత్వంపై పత్రిడి తీసుకురావాలని కోరారు.

"బంగ్లాదేశ్‌కు అన్ని విధాల సహాయం అందజేయాలి"

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ విజ్ఞప్తి

లక్నో, మే 16—బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఇంక ఏ మాత్రం ఆలస్యంచేయకుండా నైతిక, భౌతిక, ఆయుధ సహాయం అందజేయాలని ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ నిన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

బంగ్లాదేశ్ గుర్తింపును ఒకరోజు ఆలస్యంచేస్తే చేలమంతా చచ్చిపోవడమేనని ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. గుర్తింపులో ఆలస్యం జరిగితే, భారత దేశానికి హానికరమని, అందువల్ల చిక్కులు ఏర్పడతాయని, దేశ ప్రయోజనాలకు నష్టమని శ్రీ రాజ్‌నారాయణ్ చెప్పారు.

"కాందిశీకులకు సహాయం చేయండి"

ఉత్తరప్రదేశ్ ప్రజలకు పౌరకమిటీ విజ్ఞప్తి

లక్నో, మే 16—బంగ్లాదేశ్ నుంచి వచ్చిన కాందిశీకులకు అన్ని విధాలా సహాయం చేయవలసిందని ఉత్తరప్రదేశ్ పౌర కమిటీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి, వర్కింగ్ చైర్మన్ శ్రీ రామ్‌కుమార్ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్‌నారాయణ్ త్రిపాఠి సంయుక్తంగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

బంగ్లాదేశ్ విముక్తి సైన్యానికి, పాకిస్తాన్ సాయుధ దళాలకు మధ్య పోరాటం పరిశీలించాలం కొనసాగేటట్టు వుందని, ఈ పరిస్థితులలో కాందిశీకుల పునరావాస కల్పన, వారికి అవసరమైన సహాయం చేయడం దీర్ఘకాలిక సమస్యగా వుంటేట్టుగా వుందని, అందువల్ల సక్రమమైన సమస్యా పరిష్కారాలు చేయాలని వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గ సమావేశం

18, 19 తేదీలలో న్యూఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 16 — జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గ ప్రత్యేక సమావేశం ఇక్కడ వచ్చే 18, 19 తేదీలలో జరుగుతుంది. సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీమతి మైత్రేయిబోస్ అధ్యక్షత వహిస్తారు.

యూరప్‌లో సేనల తగ్గింపు

సోవియెట్ ప్రతిపాదనపట్ల పశ్చిమ జర్మనీ ఆసక్తి

బాన్, మే 16—యూరప్‌లోని సేనల తగ్గింపు విషయమై చర్చలు జరపాలన్న సోవియెట్ ప్రతిపాదనపట్ల నిన్న పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తన ఆసక్తిని ప్రకటించింది. బాన్ ప్రభుత్వ ప్రతినిధి కోవార్ట్ అహ్లెర్స్ మాట్లాడుతూ, సోవియెట్ పార్టీ అధిపతి లియోనిడ్ బ్రెజ్నెవ్ శుక్రవారం నాడు టిప్లిస్‌లో మాటాడుతూ ఇట్టి ప్రతిపాదన చేసినట్టు వెలువడిన వార్త ఫెడరల్ ప్రభుత్వానికి అమిత శ్రద్ధాసక్తులు కలిగించినట్టు తెలియజేశారు.

మధ్య యూరప్‌లో సాయుధ బలాలను సమ ఉజ్జీ పద్ధతిపై ఉభయ పక్షాలు తగ్గించుకొన్న పక్షంలో శాంతికి దోహదకరం కాగలదని తాము విశ్వసిస్తున్నట్టు ఆయన చెప్పారు

తిరుపతిలో పోలీసు కాల్పులపై దర్యాప్తు

కలెక్టర్ వెలడి

తిరుపతి, మే 16—12వ తేదీన పోలీసులు ఇక్కడ సమ్మెచేస్తున్న ఉద్యోగుల సమూహాలపై జరిపిన కాల్పులపై దర్యాప్తు జరపవలసిందని తాను ఉత్తర్వులు ఇచ్చినట్టు చిత్తూరు కలెక్టర్ శ్రీ బి. రామారావుచెప్పారు. జిల్లా మేజిస్ట్రేట్ వర్క్స్ అసిస్టెంట్ శ్రీ ఎస్. ఎస్. మూసాలి దర్యాప్తు జరపుతారు.

పత్తి ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

కొత్త విధానం అమలుఫలితంగా మూడేళ్లలో సాధించగలమని డాక్టర్ షేమా వివరణ

బొంబాయి, మే 16—

దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న కొత్త విధానం ఫలితంగా మూడు సంవత్సరాలలో పత్తి ఉత్పత్తిలో దేశం స్వయంసమృద్ధి సాధించగలదని వ్యవసాయ కమిషనర్ డాక్టర్ ఎస్. ఎ. షేమా నే దిక్కడ విలేకరులకు తెలియజేశారు.

ఈ కొత్త విధానంలో ఎక్కువ హెక్టార్ల భూమిలో హైబ్రిడ్ నాలుగురకం పత్తి నాటడం, సుందరదాస్ ప్రాంతంలో తీమీ పడిన వరిపొలాలలోను, పశ్చిమ బెంగాల్‌లోని ఇతర కోస్తా ప్రాంతాలలోను పత్తి పండించడం, పెద్ద ఎత్తున నస్యరక్షణ చర్యలు తీసుకోవడం వుంటుందని ఆయన చెప్పారు.

ఆ పత్రికా గోష్ఠిలో పత్తి అభివృద్ధి మండలి అధ్యక్షుడు కాప్టన్ రంజిత్‌సింగ్ కూడా పాల్గొన్నారు. దేశంలో అవసరమైన పత్తిలో సుమారు ఏడు లక్షల బేళ్ళ కొరతను మూడు సంవత్సరాలలో పత్తి చేయగలమని [illegible] చెప్పారు.

సుందరదాస్ ప్రాంతంలోని వరిహారు పొలాల్లో తీమీ భూమిలో 216 ఎఫ్ రకం పత్తి ప్రయోగాత్మకంగా నాట ంపబడిందని, మంచి ఫలితాలు వచ్చాయని ఆయన చెప్పారు. ఈ సంవత్సరం ఆ ప్రాంతంలో సుమారు 16 వందల హెక్టార్ల పొలంలో పత్తినాటడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఆ ప్రాంతంలో 40 వేల హెక్టార్ల పొలంలో పత్తి పండించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించిందని శ్రీ సింగ్ చెప్పారు. సుమారు నాలుగు లక్షల హెక్టార్లలో పత్తి పండించాలని అంతిమలక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలియజేశారు.

కొత్త విధానం క్రింద సారవంతమైన ప్రాంతాలు గల జిల్లాలను ఎన్నిక చేస్తారు. సాగు అవుతున్న ప్రాంతాలలో ఎన్నికచేసిన జిల్లాలు: పంజాబ్‌లోని ఫిరోజ్ పూర్, భాటిండా. గుజరాత్‌లోని బరోడా, తమిళనాడులోని కోయంబత్తూరు. హరియానాలోని హిస్సార్, రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలు.

సాగుకాని ప్రాంతాలలో ఎన్నికచేసిన జిల్లాలు: గుజరాత్‌లోని సురేంద్రనగర్. మధ్యప్రదేశ్‌లోని భార్‌గాండ్, మహారాష్ట్రలో ఎట్‌మల్, అకోలా, మైసూరులో ధార్వార్, ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, తమిళనాడులో తిరునల్వేలి జిల్లాలు.

ఈ ప్రాంతాలలో ఈ కొత్త విధానం అమలు జరిపిన ఫలితంగా మూడు సంవత్సరాలలో సుమారు 8 20 లక్షల బేళ్ళ పత్తి అదనంగా ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నారు.

పత్తిపంట అభివృద్ధికి మండలి ఒక ప్రణాళిక రూపొందించిందని, మూడు సంవత్సరాలలో ఈ ప్రణాళిక అమలుకు 22 కోటి రూపాయలు వ్యయం అవుతుందని డాక్టర్ షేమా చెప్పారు. అయితే ఈ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం ఇంకా ఆమోదించలేదని ఆయన అన్నారు.

1970-71 సంవత్సరంలో పత్తిఉత్పత్తి 53 లక్షల బేళ్ళకు మించి వుండక పోవచ్చునని, అందువల్ల 1970-71 సంవత్సరానికి నిర్ణయించిన 65 లక్షల బేళ్ళ ఉత్పత్తి లక్ష్యాన్ని 1971-72 సంవత్సరానికి కూడా లక్ష్యంగా పెట్టుకోవాలని పత్తి అభివృద్ధి మండలి ఏడవ సమావేశం నిన్న సూచించింది.

సమావేశానికి మండలి అధ్యక్షుడు కాప్టన్ రంజిత్‌సింగ్ అధ్యక్షత వహించారు. ఉత్పత్తి పెంపుదలకు న్యాయమైన ధరలను నిర్ణయించడంతో పాటు వలు సిఫారసులు ఆయన చేశారు.

సమావేశంలో ఇతరులతోపాటు వ్యవసాయ కమిషనర్ డాక్టర్ ఎ. ఎస్. షేమా, శ్రీ ఎస్. ఎస్. పురి. పత్తి అభివృద్ధి డైరెక్టరేట్ డైరెక్టర్ శ్రీ అవతార్‌సింగ్, ప్రత్తి ఉత్పత్తిదారులు, వాణిజ్యం, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

పత్తి సేకరణ ధరను సీజను ప్రారంభానికి ముందుగానే ప్రకటించాలని మండలి భావించింది. చెరకు విషయం మాదిరిగానే పత్తి ధరలు క్రమబద్ధం చేసే అధికారం వ్యవసాయ మంత్రిత్వ శాఖకు వుండాలని కూడా భావించింది.

సాంకేతిక విషయాలలోనేగాక, వ్యవసాయ దారులకు ఎరువులు లభ్యమయ్యేందుకు అవసరమైన తోడ్పాటును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని మండలి కోరింది.

నిర్దిష్ట దిశలలో మంచి విత్తనాల ఉత్పత్తికి, పంపకానికి అన్ని రాష్ట్రాలు శ్రద్ధ తీసుకోవాలని సిఫారసు చేసింది.

ఎక్కువ దిగుబడినిచ్చే కొత్తరకం పత్తి విత్తనాలు రూపొందించడానికి పత్తి ఎక్కువగా పండించే ప్రాంతాలలో పరిశోధన కార్యక్రమం పటిష్టం చేయవలసిన అవసరం గురించి నొక్కి చెప్పింది.

ప్రస్తుత సంవత్సరంలో పత్తి ఉత్పత్తిలో మైసూరు రాష్ట్రంలోని బళ్ళారి జిల్లాలో ఒక రైతు ఎక్కువమంట పండించి ప్రపంచ రికార్డు స్థాపించాలని వ్యవసాయ కమిషనర్ డాక్టర్ ఎ. ఎస్ షేమా చిన్న ఇక్కడి విలేకరులకు తెలియజేశారు.

గుజరాత్‌లో గత సంవత్సరం అభివృద్ధి చేసిన హైబ్రిడ్-4 రకం పత్తిసీటి ఎకరానికి 35 క్వింటాల్స్ పత్తి ఆశించవచ్చని ఆయన తెలియజేశారు. ఇంతఉత్పత్తి ప్రపంచంలో ఎక్కడా సాధించలేదని ఆయన చెప్పారు

బంగ్లాదేశ్ సహాయనిధికి చలనచిత్రోత్సవం
విజయవాడ — శ్రీనివాస మహల్‌లో
నేడు — 17—5—71
విశ్వశాంతివారి కంచుకోట
రేపు — 18—5—71
రవీంద్ర ఆర్టు పిక్చర్సు ధర్మదాత

1971 మే 31వ తేదీవరకు
5% నుంచి 15% వరకు
నిజమైన డిస్కౌంటు
మా వార్షిక డిస్కౌంటును వందలాదిగా వినియోగించుకున్నారు. మీరుకూడా వారితో చేరండి.
సూటింగులు, షర్టింగులు, చీరలు అన్ని రకాల రంగులలో, డిజైన్లలో లభ్యంకాగలవు.
రేఖా క్లాత్ ఎంపోరియం
రాష్ట్రపతి రోడ్డు — సికింద్రాబాదు
ఫోన్ నెం. 73064
BREEZE

త్వరపడండి! మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి!!
బహుమతులు పొందండి
ఆంధ్రప్రదేశ్ అంతటా పదిసంవత్సరములనుంచి ప్రజల మన్ననలు పొందిన
గుప్తాస్ డీలక్స్ ఫ్రెంచి కాఫీపొడి
విశిష్టత ఎల్లరూ తెలుసుకొనడానికి — మా వ్యాపారాభివృద్ధికొరకై ప్రతి 500 గ్రాముల కాఫీపొడి ప్యాకెట్టుకు బహుమతి కూపను ప్రవేశపెట్టినాము. ప్రతికొటుంబంవారు మీకు సమీపమున్న పచారిషాపులలోను, ప్యాన్సీషాపులలోను
గుప్తాస్ డీలక్స్ ఫ్రెంచి కాఫీపొడి
కొని, వారి బహుమతి కూపనులు జాగ్రత్తపరచి మేము జరుపనున్న డ్రాలో కూపను నెంబరు కలిగినవారు బహుమతులను పొందగలరని తెలియజేస్తూన్నాము.
బహుమతుల వివరము
మొదటి బహుమతి — ఫిలిప్స్ 4 బ్యాండ్సు రేడియో
రెండవ " — ట్యాలీ సైకిలు
మూడవ " — టేబిలు ఫ్యాను
* 1-1-72న మా షాపు వద్ద పెద్దగా సమక్షమున డ్రా తీయబడును.
* డ్రా జరిపిన రెండు రోజులలో ప్రైజు వచ్చిన నెంబరు 'ఆంధ్రజ్యోతి' పేపరులో ప్రకటించబడును.
* డ్రా జరిపిన రెండు నెలలలోపల మా షాపువద్దకు వచ్చి ప్రైజు వచ్చిన బహుమతి కూపను మాకు తిరిగియిచ్చి ప్రైజు పొందవలెను.
వివరములకు: గుప్తాస్ కాఫీ ప్రాపగాండా,
గోపాలరెడ్డి రోడ్డు — విజయవాడ—2.
ఫోన్ నెం. 2017.
NAVIN

మేము ధనమును చైతన్యవంతంగా చేస్తాము!

ఆంధ్ర బ్యాంకు మీ ధనమును చైతన్యవంతంగా చేసి, వృద్ధి పొందునట్లు చేస్తుంది.
నిరుపయోగంగా పడివుండే ధనం అర్థరహితం.
మీరు మీ ధనమును పొదుపు చేసుకొనుటకు ఆకర్షణీయమగు పద్ధతులు మా సంస్థలో కలవు.
పొదుపు చేసుకునేవారికి వన్నుల మినహాయింపు
సౌకర్యములుకూడ కలవు. పొదుపుచేయడంవలన మీరు దేశసేవ చేసిన వారవుతారుకూడా. మీరు వ్యవసాయదారులైనా, పరిశ్రమదారులైనా, సాంకేతిక నిపుణులైనా మేము మీకు సులభ పద్ధతిలో ఋణములిస్తాము. మరి నీ ఇతర సౌకర్యములు కావలసినా, దయచేసి మాతో సంప్రదించండి.

THE ANDHRA BANK LTD

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు సుల్తాన్‌బజారు
హైదరాబాదు.
కె. గోపాలరావు
ఛైర్మన్
యం.వి. సుబ్బారావు
జనరల్ మేనేజరు
ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక బ్రాంచీలుకల బ్యాంకు
EDAA-1771